

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

40 వసంతాల తెలుగుదేశం

Voice of the leader

పుంగనూరులో పెద్దిరెడ్డి పని అయిపోయింది. దుసుకోస్తున్న పసుపు సైన్యాన్ని ఎదుర్కోనే ధైర్యం లేక కొందరు పోలీసుల సహకారంతో శిఖండి రాజకీయాలు చేస్తున్నారు.






FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH



> దేశ భవిష్యత్తు, ప్రగతి యువత భుజస్కందాలపై వుంటుంది. యువతరం తలచుకుంటే సాధ్యం కానిదంటూ ఏమీ లేదు. వర్తమాన పరిస్థితుల్లో రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యతను యువత భుజానికి ఎత్తుకోవలసిన తరుణం ఆసన్నమైంది.

# భవితకు భరోసా

## టిడిపితోనే సాధ్యమంటున్న యువత

రాష్ట్రంలో యువత భవితకు భరోసా ఇవ్వగలిగేది తెలుగుదేశం పార్టీయేనన్న భావన ఆవర్గాలలో ప్రబలుతోంది. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు సభలకు పోటెత్తుతున్న యువశక్తే అందుకు నిదర్శనం. నూతనంగా ఓటుహక్కు పొందిన వారికి తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంనాటి పరిస్థితులు, ఎన్టీఆర్ తీసుకువచ్చిన సామాజిక విప్లవం తదితర అంశాలపై అంతగా అవగాహన వుండకపోవచ్చు. ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాలలో తెలుగువారిని అగ్రగామిగా నిలిపేందుకు చంద్రబాబు చేసిన కృషి నేటి యువతకు స్ఫూర్తిదాయకమైంది. ఉద్యోగాల కోసం వెతుకులాడిన యువత నేడు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదిగిన పరిస్థితి పలు దేశాలలో కానవస్తోంది. దీంతో నేటి యువతకు తెలుగుదేశం పార్టీ ఒక ఆశాదీపంలా కనిపిస్తోంది. టిడిపి అధికారంలో వున్నప్పుడు యువత కోసం అమలు జరిపిన పథకాలు నేడు మృగ్యమయ్యాయి. అప్పట్లో ముఖ్యమంత్రి యువనేస్తం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు నెలకు రూ.2వేల భృతి చెల్లించేవారు. ఈ పథకం క్రింద దాదాపు నాలుగున్నర లక్షలమంది లబ్ధిపొందారు. ఇప్పుడు ఆ పథకం జాడేలేదు. ప్రతిఏటా ప్రభుత్వం విడుదల చేస్తామన్న జాబ్ కేలండర్ గతితప్పింది. వీటితో పాటు టిడిపి హయాంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బ్రాహ్మణ, కాపు కార్పొరేషన్‌ల ద్వారా మంజూరు చేసే రుణాలు యువత స్వయం ఉపాధికి బాటలు వేశాయి. ఆయా కార్పొరేషన్‌లు అన్నీ ప్రస్తుతం నిర్వీర్యం అయ్యాయి. చంద్రబాబు సృష్టించిన ఐటీ విప్లవం తెలంగాణ రూపురేఖలను మార్చటంతో పాటు తెలుగుజాతి మూలాలు విశ్వవ్యాప్తం అయ్యేందుకు దోహద పడింది. రాష్ట్ర విభజన అనంతరం అదే ఒరవడి రాష్ట్రంలోనూ కొనసాగించాలని నిర్ణయించి ఐటీ శాఖామంత్రిగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఎంతో కృషి చేశారు. అప్పటివరకూ రాష్ట్రంలో కేవలం 5వేలమంది మాత్రమే ఐటీ ఉద్యోగులు వుండేవారు. లోకేశ్ కృషి ఫలితంగా వారి సంఖ్య 34 వేలకు చేరుకుంది. యువత భవితకు ఆలంబనగా నిలిచే ఐటీ రంగం ఆంధ్రప్రదేశ్‌లో నిస్తేజంగా మారింది.

LISTEN WATCH

అభిప్రాయం

రజనీకాంత్ సినిమాలోలా పోలీసులు వ్యవహరిస్తున్నారన్న చంద్రబాబు వ్యాఖ్యలతో ఏకీభవిస్తారా?



| అవును | కాదు | చెప్పలేం |
|---|---|---|
| 92% | 4% | 4% |

రేపటి ప్రశ్న : తెలుగుదేశం వైపు యువకులు ఎక్కువగా ఆకర్షితులు అవుతున్నారా?

### చైతన్య దీపిక




## యువతకు చేయూతనిస్తున్న ఎన్ఆర్ఐ టిడిపి

యువకులల్లో దాగిన నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు తెలుగుదేశం పార్టీ రూపొందించిన ప్రణాళిక సత్ఫలితాలను ఇస్తోంది. టిడిపి ఎన్ఆర్ఐ సెల్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు శిక్షణఇచ్చి వివిధ దేశాలల్లో వారికి ఉపాధి కల్పిస్తుంది. ఇప్పటికే ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు లభించాయి. తాజాగా మరో ఆరుగురికి ఉద్యోగాలు కల్పించారు. వీటితో పాటు ఎన్ఆర్ఐ టిడిపి ద్వారా 16మందికి వైద్య చికిత్స నిమిత్తం రూ. 7.5లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కె అచ్చెన్నాయుడు అందజేశారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఆధ్వర్యంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులతో పాటు గొట్టిపాటి రమణ, మద్దిపాటి నరేష్, రావి రాధాకృష్ణ, కె సుధాకరరావు, ఎమ్ సత్యనారాయణలు పాల్గొన్నారు.

కొత్త సొబగులతో చైతన్యరథం

తెలుగులో తొలి మల్టీమీడియా ఈ-పత్రికగా చైతన్యరథం ఇప్పటి నుంచి మిమ్మల్ని ఆకట్టుకోబో తోంది. తెలుగుదేశం పార్టీ భావజాలాన్ని ప్రతి ఇంటికి చేర్చడంతో పాటు, వర్తమాన అంశాలను ఆసక్తికరంగా మీ ముందుకు తీసుకురావటానికి చైతన్యరథం అధునాతన సాంకేతిక సొబగులతో రూపుదిద్దుకుంది. కొత్త రూపురేఖలపై మీ సలహాలను, అభిప్రాయాలను info@chaitanyaratham.org కి పంపండి.

LISTEN MORE

అమరావతి పేజీ 4



రాష్ట్ర ప్రజలంతా జగన్‌కు బుద్ధి చెప్పాలి: సౌమ్య

రాష్ట్రీయం పేజీ 7



గృహనిర్బంధం అప్రజాస్వామికం

ప్రజావాణి పేజీ 9



డీజీపీకి చంద్రబాబు నాయుడు లేఖ

చైతన్యరథం పేజీ 14



వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపుతాం :రమేష్‌కుమార్‌రెడ్డి

చైతన్యరథం

https://www.telugudesam.org/

జీఓ నెం.1ను తక్షణమే రద్దు చేయాలి. ప్రతిపక్ష పార్టీల నిరసన హక్కును ప్రభుత్వం ఎలా అడ్డుకుంటుంది. ర్యాలీలు, పాదయాత్రలు వారికే సొంతమా? ఇది అన్యాయం.

– కూన రవికుమార్, మాజీ ఎమ్మెల్యే



## ఇలాగైతే ఎలా?

ఇదేం ఖర్మ

### వైసిపి పాలన ప్రారంభం నుంచి తప్పని ఇక్కట్లు

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి, రాంపల్లి మండలం, పెద్ద కలవల పల్లిలో టీడీపి మండల అధ్యక్షుడు వి. బిన్ బాబు ఆధ్వర్యంలో నిర్మించారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పరిపాలనపై, పెరిగిన నిత్యవసర సరుకులు, భూమాఫియా, ఇసుక మాఫియా, వీటివల్ల అభివృద్ధి కుంటుపడుతోందని ప్రజలకు వివరించారు. వైసిపి పాలన ప్రారంభం నుంచి ప్రజలు ఇబ్బందులు పడుతూనే ఉన్నారన్నారు.

పిలుపు

### వైసిపి పాలనకు చరమగీతం పాడాలి: గంట్యాడ

వైసీపీ పాలనకు చరమగీతం పాడాలని మాజీ ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి, టిడిపి గజపతినగరం మండల శాఖ అధ్యక్షుడు అట్టాడ లక్ష్మనాయుడు పిలుపునిచ్చారు. గజపతినగరం మండలంలోని మధుపాడ గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి చేపట్టారు. వైసిపి వచ్చాక రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదన్నారు. సంక్షేమం అభివృద్ధి టిడిపితోనే సాధ్యపడుతుందన్నారు. పలువురు నేతలు పాల్గొన్నారు.

తెలుసుకోండి

### ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లింపు

వైసిపి పాలనలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించారని టిడిపి ఇన్‌ఛార్జి బొబ్బిలి చిరంజీవులు అన్నారు. మండలంలోని గంగాపురం పంచాయతీ పరిధిలోని తానవలస, పనసభద్ర గిరిజన గ్రామాలలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించి. అభిప్రాయాలు సేకరించారు. గిరిజనులకు రుణాలెక్కడని ప్రశ్నించారు.



# హామీలను తుంగలో తొక్కి మోసగించిన జగన్

– అరాచక పాలనకు చరమగీతం పాడాలి

– తానా సభ్యుడు గొంప కృష్ణ

సీఎం జగన్ అధికారం రాక ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతూ ప్రజలను, ఉద్యోగులను మోసం చేశారని టిడిపి నాయకులు, తానా సభ్యులు గొంప కృష్ణ విమర్శించారు. శృంగవరపుకోట నియోజకవర్గం జామి మండలం జట్టీడవలసలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని స్థానిక టిడిపి నాయకులతో కలసి నిర్వహించారు. ఆయనకు గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. గడపగడపకు వెళ్లి ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న సీఎం జగన్‌కు ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. జగన్ అధికారంలోకి రాకమునుపు ఉపాధ్యాయులకు సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తానని, మద్యం అంచెంచెలుగా రూపుమాపుతానని, పోలవరం పూర్తి చేస్తానని, ఏటా నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేస్తాననే హామీలతో అధికారం చేజిక్కించుకుని, ఇప్పుడు ఆ హామీలను తుంగలో తొక్కుతూ ప్రజలను, ఉపాధ్యాయులను మోసగించారని ధ్వజమెత్తారు. ఇలాంటి అరాచక పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయ ఢంకా మోగించడం ఖాయమని జోస్యం చెప్పారు.

# గిరిజన గ్రామాల్లో ఎక్కడ చూసినా కుంటుపడిన అభివృద్ధి

డుంబ్రిగుడ మండలంలోని అర్మ పంచాయతీ పరిధి, నడిమివలసలో టిడిపి నేతలు ఇదేం ఖర్మరా మన రాష్ట్రానికి నిర్వహించారు. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు సివేరి అబ్రహం, అరకు పార్లమెంట్ కోశాధికారి నాగేశ్వరరావు పాల్గొన్నారు. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు అబ్రహం మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో ఎక్కడ చూసిన అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. 2024లో చంద్రబాబును ముఖ్యమంత్రి చేస్తే గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అన్యాయం

### గిరిజనులకు వైసిపి చేసిందేమీ లేదు

ప్రస్తుత ప్రభుత్వం గిరిజనులకు చేసిందేమీ లేదని సివేరి తెలిపారు. వైసిపి పాలన ప్రజలు సంతోషంగా లేరని, త్వరలో జగన్‌కు ప్రజలందరూ గట్టిగా బుద్ధి చెబుతారని ఆయన పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.



### ప్రజలను మోసగించిన వైసిపిని ప్రజలు సాగనంపాలి: గిడ్డి

బతుకులు మారాలన్నా, అభివృద్ధి పనులు జరగాలన్నా వంచించిన వైసిపిని సాగనంపి చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని, అదొక్కటే మార్గమని పాడేరు మాజీ ఎమ్మెల్యే, పాడేరు ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి అన్నారు. చింతపల్లి మండలంలోని శివారు పంచాయతీలైన అంజలి, కిటుముల పంచాయతీలలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చి, ఆయా పంచాయతీల్లోని వంట్ల మామిడి, పకాబు, బౌడ తదితర గ్రామాల్లో పాల్గొన్నారు. వంట్లమామిడికి చెందిన వైసిపి కార్యకర్తలు 25, పకాబుకు చెందిన 50, బౌడకు చెందిన 25 మంది టిడిపిలో చేరారు. వారందరికీ ఆమె కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. త్వరలోనే వైసిపి ప్రజలు గట్టిగా బుద్ధి చెబుతారని ఆమె పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.



LISTEN

మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజక వర్గం ఇంఛార్జి గండి బాబ్జీ బుధవారం 'సైకో పోవాలి సైకిల్ రావాలి' నినాదంతో జివిఎంసి ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోంది. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ఇంటికి పంపించే రోజులు దగ్గరపడ్డాయి. ఎక్కడ చూసినా దౌర్జన్యాలు, అరాచకాలు.

-అయితాబత్తుల ఆనందరావు, మాజీ ఎమ్మెల్యే



సంక్షిప్తం

సేవలు

## అన్న క్యాంటీన్‌లో అన్నదానం నిర్వహణపై హర్షం

మాజీ ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు పుట్టినరోజును పురస్కరించుకొని పార్టీ నాయకులు అన్న కాంటీన్‌లో అన్నదానం నిర్వహించారు. పాలకొల్లు శాసన సభ్యులు నిమ్మల రామానాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ నర్సాపురం మాజీ ఎమ్మెల్యే మాధవనాయుడు పుట్టినరోజును పురస్కరించుకొని లక్ష్మనేశ్వరం గ్రామ టీడీపీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టడం హర్షణీయం అన్నారు.

అసహనం

## కె.జగ్గవరంలో రహదారులపై ఇదేం ఖర్మ

గ్రామాల్లో రోడ్ల పరిస్థితిపై ఇదేం ఖర్మ అంటూ క జగ్గవరంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి జయ్యవరపు శ్రీరామ్మూర్తి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ రహదారి ప్రయాణం నరక ప్రాయంగా ఉన్నా అధికారులకు, నాయకులకు పట్టకపోవడం రాష్ట్ర ప్రజల ఖర్మ అని అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయని ఆవేదన వ్యక్తం చేశారు. జగ్గవరం రహదారిపై కార్యకర్తలు, అభిమానులతో నిరసనలు తెలిపారు.

చేయూత

## అగ్నిప్రమాద బాధితునికి ఆర్థిక సహాయం

అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బికం నరసింహారావుకు మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ రూ. 8 వేలు ఆర్థిక సహాయాన్ని అందచేశారు. అత్తిలి మండలం ఈడూరు గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా నరసింహారావుకు చెందిన తాటాకు ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. రాధాకృష్ణ ఈడూరు గ్రామ టిడిపి నాయకులతో కలిసి పరామర్శించారు. ఆర్థిక సహాయంతోపాటు నిత్యావసర వస్తువులు, దుప్పట్లను అందచేశారు.

# జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో తిరోగమనంలో రాష్ట్ర అభివృద్ధి

-సైకో పోవాలి పోస్టర్ ఆవిష్కరణ
-తుని ఇన్‌చార్జి యనమల కృష్ణుడు

తుని పట్టణంలో తుని టిడిపి ఇంచార్జ్ యనమల కృష్ణుడు సైకో పోవాలి - సైకిల్ రావాలి పోస్టర్లు ఆవిష్కరించారు. తుని టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో సైకో పోవాలి - సైకిల్ రావాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కృష్ణుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి తుగ్లక్ పాలనతో రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా కుంటిపడిందన్నారు. పాదయాత్రలో మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ ఎన్నికల సమయంలో నవరత్నాలు అంటూ దొంగ పథకాలు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశాడన్నారు.



LISTEN

మాజీ ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు పుట్టిన రోజు సందర్భంగా లక్షణేశ్వరంలో అన్న క్యాంటీన్‌లో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## సైకో పోవాలి సైకిల్ రావాలి శంఖవరంలో టిడిపి బైక్ ర్యాలీ

ప్రత్తిపాడు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ వరుపుల రాజా ఆదేశాల మేరకు శంఖవరం మండల పార్టీ అధ్యక్షులు బద్ది రామారావు, రాష్ట్ర టిఎన్‌టీయూసీ ఉపాధ్యక్షులు వెన్నా శివ, టిడిపి సీనియర్ నాయకులు పర్వత సురేష్‌ల ఆధ్వర్యంలో సైకో పోవాలి సైకిల్ రావాలి అని కోరుతూశంఖవరం మండలంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కత్తిపూడి నుంచి ప్రారంభమైన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. సీతయ్యమ్మ పేట, అన్నవరం మండపం, శంఖవరం, నెల్లిపూడి గ్రామాల మీదుగా సాగింది.ర్యాలీలో టిడిపి నాయకులు కీర్తి వెంకట సుభాష్, ఈగల దేవుడు, ఉల్లి వీరభద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

చేతకాని పాలన

### రాష్ట్రాన్ని అధోగతి చేసిన జగన్

రాష్ట్రాన్ని జగన్ అధోగతి పాలు చేశారని టిడిపి నాయకులు విమర్శించారు. బొబ్బర్లంకలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నరాలశెట్టి సుబ్బలక్ష్మి వెంకన్న, జల్లి కామేశ్వరరావు ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ అసమర్థ పాలనను వివరించారు.

ఉత్సాహం

## దేవగుప్తంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి విశేష స్పందన

రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమాన్ని అమలాపురం నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. అల్లవరం మండలం దేవగుప్తం గ్రామంలో ఉదయం 7 గంటలకు ప్రతి ఇంటికీ వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుని నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లాస్థాయి నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



LISTEN

ఇరగవరం మండలం పెద్దిరెడ్డిపాలెం గ్రామంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, టిడిపి నేతలు, కార్యకర్తలు

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



చంద్రబాబు, పవన్ కల్యాణ్ కలిస్తే వైసిపి నాయకులకు వెన్నులో వణుకు పుడుతోంది. చంద్రబాబుకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వేలేకే ఆరోపణలు చేస్తున్నారు.

- తెనాలి శ్రావణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే

# అప్పుల్లో రాష్ట్రం, కష్టాల్లో జనం వైసిపి మూడున్నరేళ్ల పాలన తీరిది

ఆందోళన

మూడున్నరేళ్ల వైసీపీ పాలనలో అంతా అవినీతిమయమేనని టిడిపి నరసరావుపేట ఇన్‌చార్జి చదలవాడ అరవిందబాబు అన్నారు. నరసరావుపేట నియోజకవర్గంలోని ములకలూరు, తురుమెల్ల గ్రామాల్లో బుధవారం ఆయన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులతో కలిసి చదలవాడ అరవిందబాబు ఇంటింటికీ వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. అన్నింటి ధరలు పెరిగిపోవడంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు ఆర్థిక ఇబ్బం దుల్లో చిక్కుకున్నారని చెప్పారు. అనంతరం ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గట్టారు. అలాగే, రొంపిచర్ల మండలం తురుమెల్ల గ్రామం లోనూ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి అధికారం చేపట్టిన వెంటనే చంద్రన్న కానుకలను తిరిగి ప్రారం భిస్తామన్నారు. వైసిపి పాలనలో అక్రమాలు, అన్యాయాలు జరుగుతున్నాయన్నారు.

ఆగ్రహం

## వైసిపి నేతల భూకబ్జాలు

అధికార పార్టీ నాయకులు భూకబ్జాలకు పాల్పడుతున్నారని అరవిందబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. అమాయకులను మోసం చేసి, దొంగ డాక్యుమెంట్లు సృష్టించి భూములు కాజేస్తున్నారన్నారు.



LISTEN

స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డెర ఓబన్న 216వ జయంతి సందర్భంగా విజయవాడలో ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర తదితరులు



LISTEN

లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి సందర్భంగా బుధ వారం విజయవాడలోని గొల్లపూడి టీడిపి కార్యాల యంలో శాస్త్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పిస్తున్న మాజీ మంత్రి దేవినేని ఉమా తదితరులు

మండిపాటు

## రాష్ట్ర ప్రజలంతా జగన్‌కు బుద్ధి చెప్పాలి: సౌమ్య

జగన్‌కు బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. ఇసుక బంగారమైపోయిందని, పేదవాడు ఇల్లు కట్టుకునే పరిస్థితి లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం బుధవారం కంచికచర్ల టౌన్‌లోని అంబేద్కర్ కాలనీలో జరిగింది. తంగిరాల సౌమ్య ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడిపి హయాంలో లారీ డ్రైవర్లు ఓనర్లు అయ్యారని, జగన్ వచ్చాక వారంతా కూలీలుగా మారారని పేర్కొన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి అవకాశాలు లేవని, ఎన్నో కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు. పేదల సంక్షేమాన్ని గాలికి వదిలేసి, పన్నుల పోట్లతో సామాన్య మానవుడి ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ఉద్యోగులకు జీతాలు లేవని, పెన్షన్లలో కోతతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. చాలామంది ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందట్లేదని చెప్పారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి జగన్ రాష్ట్రాన్ని ఛిన్నాభిన్నం చేశారని పేర్కొన్నారు. ఓటు అనే ఆయుధంతో సైకోను రాష్ట్రం నుంచి పంపాలని, తిరిగి సైకిల్‌కే ఓటు వేయాలన్నారు.

సంక్షిప్తం

ఆందోళన

## తిరువూరులో 'సైకో పోవాలి, సైకిల్ రావాలి' నిరసన

'సైకో పోవాలి, సైకిల్ రావాలి' నిరసన కార్యక్రమం బుధవారం తిరువూరు టౌన్ బోసుబొమ్మ సెంటర్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి తిరువూరు ఇన్‌చార్జి శావల దేవదత్ మాట్లాడుతూ జగన్ అసమర్థ పాలనలో అన్ని రంగాలు నిర్వీర్యమయ్యా యన్నారు. జగన్ ఒక ఫెయిల్డ్ సీఎం అని, ఆయన పని అయిపోయిందన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి అభివృద్ధికి దారులు పరుచుకోవాలన్నారు.

అంజలి

## స్ఫూర్తిదాయకుడు లాల్ బహదూర్ శాస్త్రి: ఉమా

సత్యం, అహింస ద్వారానే స్వాతంత్ర్యం సాధించవచ్చని తెలిపిన వ్యక్తి లాల్ బహదూర్ శాస్త్రి అని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి సందర్భంగా బుధవారం విజయవాడలోని గొల్లపూడిలో ఆయన చిత్రపటానికి దేవినేని ఉమా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ జీవితంలో ఎదురైన కష్టాలను చాలా తేలికగా అధిగమించి స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు.

నిరసన

## పెనుగంచిప్రోలులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికిలో భాగంగా పెనుగంచిప్రోలు మండ లం గుమ్మడిదుర్రు గ్రామంలో బుధవారం టిడిపి నాయకులు పర్యటించారు. టిడిపి మండల అధ్యక్షుడు చింతల సీతారామయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట ఇన్‌చార్జి శ్రీరాం తాతయ్య ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. ప్రభుత్వ అసమర్థ పాలనను వివరించారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా పాలన సాగుతోంది. సంక్షేమ పథకాలంటే ప్రజలకు ఉపయోగపడాలి. బటన్ నొక్కితే ఏంటి ఉపయోగం. అభివృద్ధే కానరావడలం లేదు.

– ముత్తుమల అశోక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే

సహకరించండి

విజ్ఞప్తి

## లోకేష్ పాదయాత్ర విజయవంతం చేయాలి: ముక్కు

జనవరి 27 నుంచి యువగళం పేరుతో తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టే పాదయాత్రలో టిడిపి నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కనిగిరి టిడిపి ఇంఛార్జి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపు ఇచ్చారు. పాదయాత్ర కుప్పంలో ప్రారంభమై 400 రోజులు, 4000 కిలోమీటర్ల దూరం సాగి ఇచ్ఛాపురంలోముగుస్తుందని ఆయన వివరించారు.

తెలుసుకోండి

## బటన్ నొక్కి జగన్‌ను దించేందుకు రెడీ

బటన్ నొక్కి జగన్‌ను ప్రభుత్వం నుంచి బయటకు పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని కొలిశ పాడు మండల టిడిపి అధ్యక్షుడు జాగర్లమూడి జయ కృష్ణ అన్నారు. 2024లో చంద్రబాబు అధికారంలోకి రావడం, జగన్ ఇంటికి వెళ్ళటం ఖాయమ న్నారు. తెలుగువారు తలెత్తుకొని తిరిగేలా చేసిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందని జయకృష్ణ కొని యాడారు. జగన్‌లా చంద్రబాబు చేసి ఉంటే జగన్ పాదయాత్ర చేసేవారా అని ప్రశ్నించారు.

పిలుపు

## వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీని గెలిపించాలి

కోవూరు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి ఇందుకూరుపేట మండలంలో పర్యటించారు. అనంతరం మండలంలోని కొరుటూరు, మైపాడు, పున్నూరు పంచా యతీల్లో ఇదేం కర్మ మన రాష్ట్రా నికిలో పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి పార్టీకి ఓటు వేయాలని ఆయన కోరారు.



LISTEN

మార్కాపురంలోని 25వ వార్డు 64, 65 నెంబర్ బూత్‌లలో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికిలో పాల్గొన్న నియోజక వర్గ టిడిపి ఇన్‌చార్జి కందుల నారాయణ రెడ్డి

# సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలని జనం కోరిక

ఇదేం పాలన

భట్టిప్రోలు మండలంలోని వెల్లటూరు గ్రామ పంచాయతీలో గల పల్లె, గౌడ పాలెం, బ్యాంకు రోడ్, చెన్నకేశవ కాలనీ (కొత్త కాలనీ), ఉత్తర సంగంలోని పలు కాలనీల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి, రచ్చబండ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నక్కా ఆనందబాబు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, మహిళలకు భద్రత కొరవడిందన్నారు. మద్యపానం, మాదక ద్రవ్యాల సమస్యలు విపరీతంగా పెరిగిపోయాయనీ, కరెండు చార్జీలు గణనీయంగా పెంచేశారన్నారు. అభివృద్ధి కుంటుపడిందని, నిధులు దుర్వినియోగం అవుతున్నాయని, ఇసుక మాఫియా చెలరేగిపోతోందని విమర్శించారు. రాజధాని రాజ కీయాలు ఎక్కువయ్యాయని, తాగు నీటి సమస్య, అవినీతి, నిలకడలేని తనంగా వైసిపి పాలన తయారైం దన్నారు. ప్రజలంతా సైకో పాలన పోయి, సైకిల్ పాలన రావాలని కోరుకుంటున్నారని, రాబోయే తరాల కోసం చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అవినీతి పాలనే ఉందని, అన్ని వర్గాలను జగన్ నాశనం చేశాడని విరుచుకుపడ్డారు. సంక్షేమం మొదలు పెట్టిందే టిడిపి అని, తాము వస్తే సంక్షేమ కార్యక్రమాలు ఆపడం కాదు, మరిన్ని అమలు చేస్తామన్నారు. ప్రభుత్వం పోవాలంటే క్విట్ జగన్... సేవ్ ఏపీ అని పోరాడాలని పిలుపునిచ్చారు.

ఇది నిజం

### ప్రజలు ఇబ్బంది పడుతున్నారు

ప్రజల ఆదాయం పెరగలేదు కానీ అప్పులు పెరిగి, ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆనంద బాబు అన్నారు. పోలవరం పూర్తి చేస్తే రైతులు బాగుపడితే దాన్ని అభివృద్ధి అంటారని, కానీ ఇప్పుడున్న పరిస్థితిలో అభివృద్ధికి ఎక్కడుందని ప్రశ్నించారు.



LISTEN

సూళ్లూరుపేట నియోజకవర్గం, పెళ్లకూరు మండలం, పునబాక పంచాయతీలో నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న సూళ్లూరుపేట టిడిపి ఇన్‌చార్జి నెలవెల సుబ్రహ్మణ్యం తదితరులు

## తట్ట మట్టి పోయించలేని పదవి ఎందుకు?

ఎర్రగొండపాలెం నియోజక వర్గం లో రోడ్ల పరిస్థితి దారుణంగా ఉందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడూరి ఎరిక్షన్‌బాబు పేర్కొన్నారు. ఈ రోడ్లకు తట్ట మట్టి పోయించలేని ఆదిమూలపు సురేష్ మంత్రి పదవిలో ఎందుకున్నారని విమర్శించారు. పుల్లలచెరువు మండలంలోని చెన్నంపల్లిలో యోగయ్య స్వామి తిరునాళ్ల సందర్భంగా టీడీపీ ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభపై ఆయన మాట్లా డారు. చెన్నంపల్లికి రెండు మండ లాలను కలుపుతూ టీడీపీ హయాంలో ఆర్అండ్‌బి రోడ్డు నుంచి రూ.5కోట్లతో 6 కిలోమీటర్లు బీటీ రోడ్డు వేశామన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఆ రోడ్డుకు పిడికెడు మట్టిపోయలేదన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

చంద్రబాబుకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకే వైసిపి నాయకులు ఆరోపణలు చేస్తున్నారు. ఎవరు ఎన్ని మాటలన్నా వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయం.
- గౌరు చరితారెడ్డి, మాజీ ఎమ్మెల్యే



సంక్షిప్తం

పోరాటం

## ఎమ్మిగనూరులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ఎమ్మిగనూరు నియోజకవర్గం గోనెగండ్ల మండలంలోని కున్నూరు గ్రామంలో జరిగింది. తొలుత టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. మాజీ మంత్రి దివంగత బీవీ మోహన్‌రెడ్డి చిత్రపటానికి నివాళు లర్పించారు. అనంతరం నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

నివాళి

## ఘనంగా వడ్డెర ఓబన్న 216వ జయంతి

స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డెర ఓబన్న 216వ జయంతి బుధవారం ఘనంగా జరిగింది. టిడిపి శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షుడు, పెనుగొండ నియోజకవర్గ ఇన్‌చార్జి బీకే పార్థసారధి ఆదేశాల మేరకు పలువురు టిడిపి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో వడ్డెర ఓబన్న చేసిన సేవలను కొనియాడారు. తొలుత ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసిన నాయకులు ఆయన సేవలను కొనియాడారు.

ప్రచారం

## రాష్ట్రానికి మంచి జరగాలంటే జగన్ దిగిపోవాలి

రాష్ట్రంలో ప్రజలకు మంచి జరగాలంటే జగన్ దిగిపోవాలని టిడిపి మంత్రాలయ నియోజకవర్గ ఇన్‌చార్జి తిక్కారెడ్డి అన్నారు. క్లస్టర్ ఇన్‌చార్జి యల్లారెడ్డి అధ్వర్యంలో మంత్రాలయంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి జరిగింది. ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



LISTEN

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికిలో భాగంగా బుధవారం శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని 34వ వార్డు బీపీ అగ్రహారంలో స్థానికులతో మాట్లాడుతున్న టిడిపి నాయకులు నరసింహ యాదవ్, సుధీర్‌రెడ్డి

శిక్షణ

## జగన్ ప్రభుత్వ అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

సామాజిక మాధ్యమాలను వేగవంతంగా ఉపయోగించుకుని, జగన్‌రెడ్డి ప్రభుత్వ అరాచకాలను ఎండగట్టి, ప్రజలకు దగ్గర కావాలని టిడిపి కళ్యాణదుర్గం నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఉమామహేశ్వర నాయుడు, ఆర్టీఎస్ శిక్షకులు ముస్తఫా కోరారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు, గ్రామ పార్టీ కన్వీనర్లు, జిల్లా కమిటీ నాయకులకు ఆర్‌టీఎస్ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కాగా, వారికి ముస్తఫా శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఆర్థికమంత్రి బుగ్గన సొంత ప్రాంతంలోనూ పన్నుల బాదుడే

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'లో టిడిపి డోన్ నియోజవర్గ ఇన్‌చార్జి ధర్మవరం సుబ్బారెడ్డి

ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సొంత మండలంలోనూ పేదలపై పన్నుల భారం విపరీతంగా పడుతోందని టిడిపి డోన్ నియోజకవర్గ ఇన్‌చార్జి ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి అన్నారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఆయన బుధవారం బేతంచర్ల నగర పంచాయతీలోని 11వ వార్డులో పర్యటించారు. టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ చైర్మన్ చలంరెడ్డి పన్నులు పెంచడంలో చూపించిన చొరవ పేదలు నివసించే వార్డులపై చూపించడం లేదని, కనీస మౌలిక సదుపాయాలు కల్పిస్తే బాగుంటుందన్నారు. బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని డోన్ నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే ప్రజా సమస్యలపై పోరాటం మానేసి సొంత ఆస్తులు పెంచుకోవడంలో బిజీగా ఉన్నారన్నారు. 'చైర్మన్ గారూ.. మిమ్మల్ని ప్రజలు గెలిపించింది ప్రజల సమస్యలు తీర్చడానికి. ఏసీ గదుల్లో కూర్చోడానికి కాదు. సమస్యలు తెలుసుకుని పరిష్కరించడం కోసమే ప్రజలు మిమ్మల్ని గెలిపించారు.' అని ఆయన పేర్కొన్నారు.

వినతి

## చైర్మన్ గారూ ఏమయ్యారు?

'చైర్మన్ చలంరెడ్డి గారూ.. మీరు ఎన్నికైన తర్వాత ఏసీ గదికే పరిమితమయ్యారు. కనీసం పేదలు నివసించే వార్డుల్లో రోజుకు గంటైనా తిరిగితే సమస్యలేంటో మీకు తెలుస్తాయి.' అని సుబ్బారెడ్డి హితవు పలికారు.



LISTEN

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా తిరుపతిలో టిడిపి నాయకురాలు సుగుణమ్మ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన

# రాష్ట్రీయం

చైతన్యరథం
https://www.telugudesam.org/



రాష్ట్రంలో సైకో పాలన నడుస్తోంది. కావలి నియోజకవర్గంలో ఎస్సీలపై దాడులకు నిరసనగా టీడీపీ ఎస్సీ సెల్ తలపెట్టిన ఛలో కావలి కార్యక్రమాన్ని ఉక్కుపాదంతో అణిచివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను.

- నారా లోకేశ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి



LISTEN

పొన్నూరులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. ధూళిపాళ్ల నరేంద్ర పాల్గొని ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. వచ్చేది టీడీపీనే అని వారికి భరోసా ఇచ్చారు.

ఖండన

## గృహనిర్బంధం అప్రజాస్వామికం

కొండేపి దళిత ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయ స్వామి పోలీసులు గృహనిర్బంధం చేయడాన్ని పర్చూరు టిడిపి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు బుధవారం ఓ ప్రకటనలో ఖండించారు. కావలిలో టిడిపి ఆధ్వర్యంలో జరిగే దళిత గర్జన సభకు వెళ్లడానికి సిద్ధమవుతున్న ఎమ్మెల్యేను పోలీసులు ఇంట్లోనే నిర్బంధించి కాపలాగాయటం అప్రజాస్వామిక మన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యేల కే రాష్ట్రంలో తిరిగే స్వేచ్ఛ లేకుండా పోయిందని ఇది నిరంకుశమన్నారు.



బలోపేతం

## తెలుగుదేశం పార్టీని బలోపేతం చేద్దాం

ప్రస్తుత పరిస్థితుల్లో సామాజిక మాధ్యమాలను మరింతగా వినియోగించి టిడిపిని బలోపేతం చేసుకుందామని నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఉమామహేశ్వరనాయుడు, ఆర్టీఎస్ శిక్షకులు ముస్తఫా కోరారు. బుధవారం నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు, గ్రామ పార్టీ కన్వీనర్లు, జిల్లా కమిటీ నాయకులతో కలిసి ఆర్‌టీఎస్ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కాగా, వారికి ముస్తఫా శిక్షణ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలను వేగవంతంగా ఉపయోగించుకుని, జగన్‌రెడ్డి ప్రభుత్వ అరాచ కాలను ఎండగట్టి, ప్రజలకు మరింత దగ్గరగా తీసుకెళ్లాలని పిలుపుని చ్చారు. దీనిపై సుదీర్ఘంగా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఎస్ శిక్షకులు ముస్తఫా, శ్రీధర్‌చౌదరి, నాగేశ్వర్ యాదవ్ పాల్గొన్నారు.

పడకేసిన పాలన

# చంద్రబాబు, పవన్ కలయికతో రాష్ట్రాభివృద్ధి

వైసిపి సర్కార్‌కు ఓటమి భయం
ప్రజా సంక్షేమం కోసమే కలయిక: గంటా నూకరాజు

రానున్న ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతోనే వైసిపి మంత్రులు ప్రతిపక్ష నాయకులపై అవాకులు, చెవాకులు పేలుతున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌లు ఇద్దరు కలసి కొంతసేపు మాట్లాడుకుంటేనే అధికార పార్టీ నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయన్నారు. అలాంటిది రెండు పార్టీలు కలసి రానున్న ఎన్నికల్లో పోటీచేస్తే ఇక వైసిపి నాయకులకు దడ పుట్టడం ఖాయమన్నారు. వీరిద్దరి కలయిక రాష్ట్రాభివృద్ధి కోసమని, ప్రజా సంక్షేమం కోసమని అన్నారు. రాష్ట్రాన్ని దోచుకుంటున్న వీరికేమి తెలుస్తుందని ఘాటుగా వ్యాఖ్యానించారు. రాష్ట్ర మంత్రులు కూడా వారి స్థాయిని మించి మాట్లాడుతున్నారని ఇది సరైనది కాదని అన్నారు. రాష్ట్రభివృద్ధిని పక్కన పెట్టి దాచే. దోచే. పద్ధతిలో వైసిపి పాలన సాగుతుందని అన్నారు. అధికార పార్టీ వ్యక్తిగత సర్వేలో కూడా రానున్న ఎన్నికల్లో ఓడిపోతామని తెలిసి గుబులు పట్టుకుందని అన్నారు. దీనికి ఉదాహరణ ఆ పార్టీలో ఉండే ముఖ్య నాయకులు ముఖ్యమంత్రి జగన్‌ని, రాష్ట్ర ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ మాట్లాడిన మాటలే నిదర్శనమని అన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులపై ద్వంద్వ వైఖరి మానుకోవాలని గంటా నూకరాజు హితవు పలికారు. వైసిపి మంత్రులు విశాఖపట్నంలోని భూములను కబ్జా చేసారని, మట్టి, మైనింగ్,రేషన్, లిక్కర్ మాఫియాల్లో మునిగితేలుతున్నారన్నారు.

పంపిణీ

## సైకో పోవాలి సైకిల్ రావాలి

సత్యవేడులో మాజీ ఎమ్మెల్యే హేమలత సైకో పోవాలి, సైకిల్ రావాలి అనే కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. పెరిగిన నిత్యావసర ధరలు, జగన్ చేస్తున్న దోపిడీల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే గిరిజన గ్రామాలు అభివృద్ధి

చంద్రబాబుతోనే గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందుతాయని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు అబ్రహం అన్నారు. డుంబ్రిగుడ మండలంలోని అర్మ పంచాయతీ పరిధి నడిమి వలస గ్రామంలో ఇదేం ఖర్మరా మన రాష్ట్రాన్ని అనే కార్యక్రమాన్ని టిడిపి నేతలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు సివేరి. అబ్రహం, అరకు పార్లమెంట్ కోశాధికారి నాగేశ్వరరావు పాల్గొన్నారు. గిరిజన గ్రామాల్లో ఎక్కడ చూసిన అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. 2024 సంవత్సరంలో చంద్రబాబును ముఖ్యమంత్రి చేస్తే గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు.



LISTEN

గిరిజనుల బతుకులు వెలుగుమయం కావాలంటే చంద్రబాబును సిఎం చేయాలని టిడిపి నేతలు పేర్కొన్నారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1863  రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడు స్వామి వివేకానంద జయంతి. వివేకానందుని అసలు పేరు నరేంద్రనాద్ దత్త.




# చైతన్యరథం

గురువారం, 12 జనవరి 2023

1923 100 2023

పుట్టినరోజు

ఎన్ టి రామారావు



నెషనల్ ఫ్రంట్ చైర్మన్‌గా ఉన్న ఎన్‌టీ రామారావుతో ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కె చంద్రశేఖర్‌రావు

## ధాన్యం అమ్మకాల్లో రైతుల పరేషాన్

చెప్పిన మాట. ఇచ్చిన హామీ నిలబెట్టుకోవడం వైసిపి జీన్స్‌లోనే లేదనేది నిజం. రాష్ట్రంలో అధికారం వెలగబెడుతున్న వైసీపీ సర్కార్. అన్ని వర్గాల మాదిరిగానే రైతులకు కూడా చుక్కలు చూపిస్తోంది. ఖరీఫ్ సీజన్ లో రైతులు పండించిన ధాన్యం మొత్తం రైతుభరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ప్రక్రియ ప్రారంభమై 50 రోజులు గడిచినా అయిదారు రోజుల క్రితం వరకు 17 జిల్లాల్లో రైతు భరోసా కేంద్రాల ద్వారా సుమారు 2. 5లక్షల మంది రైతుల నుంచి 14,25,832 టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఆ రైతులకు సుమారు రూ.3 వేల కోట్లు చెల్లించాల్సి ఉంది. కాగా ఇప్పటి వరకు లక్ష మంది రైతుల ఖాతాలో రూ. 747కోట్లు మాత్రమే వేశారు. ఇంకా లక్షన్నర మంది రైతులకు రూ. 2వేల కోట్లకు రావాల్సి ఉంది. గత నెల రోజులుగా ఒక పైసా కూడా ప్రభుత్వం చెల్లించలేదని రైతులు వాపోతున్నారు. వారు నెత్తి, నోరు బాదుకుంటున్న మౌనమే మా భాష ఓ రైతు మనసా అంటూ సర్కార్ సన్నాయి నొక్కులు నొక్కుతోంది. తెలంగాణలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. ఈ ఏడాది మొదటి సీజన్ లో కంటే 2.41 లక్షల ఎకరాల్లో అదనంగా వరి పండించారు. అక్కడ ఇప్పటికే 55 లక్షల టన్నులకుపైగా ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది. రైతులకు నాలుగైదు రోజుల్లోనే సొమ్ము చేతి కందుతోంది. కర్ణాటకలో కూడా 15 రోజుల్లో చెల్లిస్తున్నట్టు అక్కడి అధికార వర్గాల ద్వారా తెలిసింది. ఏపీలో ఎడాపెడా అప్పులు చేసి వాటికి అసలు, వడ్డీ చెల్లించడానికి ఆదాయం చాలడం లేదు. ఇంకా రైతులకు ఇంకెక్కడి నుంచి తెచ్చిస్తారు.

## ఉపాధ్యాయులపై ఆగని వేధింపులు

టీచర్లను ప్రభుత్వం ఇంకా వెంటాడుతూనే ఉంది. ఇప్పుడు బదిలీల్లో ప్రాధాన్యత కేటగిరి పెంచేసి.ఆ సాకుతో టీచర్లను వేధింపులకు గురిచేస్తోంది. వివిధ కారణాలతో ఈ ప్రాధాన్యత కేటగిరి అలా, అలా పెరిగిపోతున్నది. కావలసిన టీచర్లకు మేలు చేయడానికే ప్రాధాన్యత కేటగిరిని ఇష్టానుసారం మార్చారని ఆరోపణలు వస్తున్నాయి. గతంలో వ్యక్తిగతంగా ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటేనే ఉపాధ్యాయులను ఈ కేటగిరిలో చేర్చేవారు. కానీ ఇప్పుడు టీచర్లను ముప్పు తిప్పలు పెట్టాలని భావిస్తున్న వైసిపి సర్కార్ జాబితాలో కుటుంబ సభ్యులను కూడా చేర్చుకోవచ్చని ఉదారంగా ఒక నిబంధన చేర్చింది. బదిలీలకు అయిష్టంగా ఉన్నా ప్రభుత్వం పక్క ప్రణాళికతోనే ఈ నిబంధన చేర్చిందని టీచర్ల సంఘాల నాయకులు అనుమానిస్తున్నారు.

## తెలంగాణలో టిడిపి వ్యూహాత్మక అడుగులు




శ్రీనివాస ప్రసాద్

తెలంగాణ రాష్ట్రంలోనూ తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం దిశగా పావులు కదుపుతున్నది. దానిలో భాగంగానే వెనుకబడిన వర్గాలకు చెందిన కాసాని జ్ఞానేశ్వర్‌కు పార్టీ పగ్గాలు అప్పగించింది. జ్ఞానేశ్వర్ పార్టీ పగ్గాలు చేపట్టిన నాటి నుంచి వరుస సమావేశాలు నిర్వహిస్తూ నిర్విరామంగా పనిచేస్తున్నారు. తెలంగాణలో వివిధ అనుబంధ విభాగాలను పటిష్ట పరుస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి తెలంగాణలో మంచి పట్టు కలిగి వున్నది. ప్రత్యేకించి తెలంగాణ రాష్ట్రంలో వెనుక బడిన వర్గాలు టిడిపికి ఆయువుపట్టుగా వున్నాయి. పటేల్. పట్వారీ వ్యవస్థ రద్దుతో బిసి వర్గాలలో టిడిపి పట్ల మక్కువ పెరిగింది. అంతేగాక టిడిపి హయాంలో బిసి వర్గాలకు పెద్ద పీట వేయటంతో వారిలో రాజకీయ చైతన్యం పెరిగి నూతన నాయకత్వం ఆవిర్భవించింది. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణలో టిడిపి కొంత వెనుకబడి వున్నది. టిడిపి పార్టీ అధినేత చంద్రబాబు నూతనంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపైనే దృష్టి కేంద్రీకరించాల్సిన అనివార్య పరిస్తితి ఏర్పడింది. దీంతో తెలంగాణలో నాయకత్వ సమస్య తలెత్తింది. సమర్థులైన నాయకులు వున్నప్పటికీ అక్కడి అధికార, ఇతర విపక్ష రాజకీయ పార్టీలను దీటుగా ఎదుర్కోలేక పోవటంతో ఎన్నికల క్షేత్రంలో బాగా వెనుకబడి పోయింది. పార్టీ పగ్గాలు అప్పగించిన ఎల్ రమణ సైతం అక్కడి అధికార టీఆర్ఎస్‌లో చేరిపోయారు. దీంతో తెలంగాణలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నాయకుడు బక్కని నర్సింహులుకు పార్టీ పగ్గాలు అప్పగించారు. నర్సింహులు నిజాయితీ. నిబద్ధత కలిగిన నాయకుడు అయినప్పటికీ ఆర్థికంగా బలహీనంగా వుండటంతో చురుగ్గా ముందుకు వెళ్లలేని పరిస్తితి నెలకొంది. ఈ పరిణామాల నేపథ్యంలోనే ఆర్థిక. అంగ బలగాలు పుష్కలంగా వున్న కాసాని జ్ఞానేశ్వర్‌కు పార్టీ బాధ్యతలు అప్పగించారు. ఆ బాధ్యతల నుంచి తప్పుకున్న నర్సింహులుకు పదోన్నతి కల్పించి జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించడంతో పాటు అత్యున్నత విధాన నిర్ణాయక మండలి పోలిట్ బ్యూరోలో స్థానం కల్పించారు. జ్ఞానేశ్వర్ గతంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్‌గా పనిచేసిన అనుభవం వుంది. టిడిపి అధినేత చంద్రబాబు నమ్మకానికి అనుగుణంగా తెలంగాణలో పార్టీ శ్రేణులలో సరికొత్త ఉత్సాహాన్ని నింపి. పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కృషి జరుపుతున్నారు. దీర్ఘకాలం తర్వాత ఖమ్మం జిల్లాలో టిడిపి సభను భారీ ఎత్తున నిర్వహించటం ద్వారా కాసాని పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నారు.

WATCH LISTEN

చైతన్యరథం

https://www.telugudesam.org/

# ప్రజావాణి



చంద్రబాబు హయాంలో చేసిన అభివృద్ధి తప్పితే రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి జరగలేదు. చంద్రబాబుతోనే రాష్ట్రం సస్యశ్యామలం. పెరిగిన ధరలతో పేదవాడు పండగ ఎలా చేసుకోగలడు.

- నిమ్మకాయల చినరాజప్ప, మాజీ హోంమంత్రి

ఏమన్నారంటే



## చంద్రబాబుని ఎందుకు అడ్డుకున్నారో చెప్పాలి?: బోండా

కుప్పం వెళ్లకముందే చంద్రబాబుని ఎందుకు అడ్డుకున్నారో రవిశంకర్ చెప్పాలని మాజీ ఎమ్మెల్యే బోండా ఉమా ప్రశ్నించారు. జీవోనెం-01 పై అడిషనల్ డీజీ రవిశంకర్ చెప్పిందంతా తాడేపల్లి ప్యాలెస్ స్క్రిప్టే. చీకటి జీవో-01 తీసుకొచ్చినందుకు ప్రజలు సర్కారుని, పోలీసుల్ని ఛీకొడుతున్నారన్నారు. ఏంచేయాలో పాలుపోక, విధిలేకనే రవిశంకర్‌తో కట్టుకథలు చెప్పించారన్నారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన భావప్రకటనా స్వేచ్ఛను హరించే హక్కు పోలీసులకు, ఎవరిచ్చారని ఆగ్రహం వ్యక్తం చేసారు. కాకమ్మకథలు చెప్పకుండా లోకేశ్ పాదయాత్రకు అనుమతిస్తారనే భావిస్తున్నామని ఆయన అన్నారు.



## హోం మినిస్టర్ అంటే తన హోం కే మినిస్టర్ ఏమో: అనిత

రాష్ట్రంలో హోం మినిస్టర్ శాంతి భద్రతలకు మినిస్టర్ అనే సంగతి మరచి తన హోంకే మినిస్టర్ అనుకుంటున్నారేమో అని తెలుగు మహిళా అధ్యక్షురాలు అనిత ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణిస్తున్న నోరు మెదపని హోం మినిస్టర్ ఉన్నట్టా? లేనట్టా? అని ప్రశ్నించారు. పింఛన్ రాలేదని మైనార్టీ మహిళపై దాడి జరిగితే దాడి జరిపిన వారిని వదిలేసి మహిళలను పోలీసు స్టేషన్‌లో పెట్టారంటే జగన్ పాలనలో మహిళలకు ఎంత రక్షణ ఉందో అర్థమవుతుందన్నారు. మహిళా కమిషన్ జగన్ కమిషన్‌గా మారిందన్నారు. ప్రజలను రక్షించాల్సిన పోలీసులు వైసిపి కండువాలు వేసుకున్నట్టు మాట్లాడటం సిగ్గుచేటన్నారు.



## పండగ పూట పస్తులేనా జగన్: పంచుమర్తి

పేదవాడిపై పన్నుల భారం మోపి పండుగ నాడు పస్తులు పెడుతున్నారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంచుమర్తి అనురాధ విమర్శించారు. తాడేపల్లి ప్యాలెస్ ఖజానా నింపేందుకు జగన్ పన్నులు భారం మోపుతున్నారని మండిపడ్డారు. ఒకప్పుడు రైతులు, పేదవారు, సామాన్యులు సంతోషంగా పండుగ చేసుకునేవారని గుర్తు చేశారు. చంద్రబాబు హయాంలో చంద్రన్న సంక్రాంతి కానుకను సైతం రద్దు చేసి కక్ష తీర్చుకుంటున్నారని ధ్వజమెత్తారు. పెరిగిన ధరలతో పేదవాడు పండుగ ఎలా చేసుకుంటారని ప్రశ్నించారు. రాష్ట్రం సస్యశ్యామలం ఉండాలంటే చంద్రన్న ప్రభుత్వం రావాలని ఆకాంక్షించారు.




## ఉద్యమం మరింత తీవ్రతరం చేస్తాం: ఎంఎస్ రాజు

దళితుల నిరసనలను అణచివేయాలని చూస్తే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎస్‌రాజు హెచ్చరించారు. దళితుల మీద దాడులు చేసి ఆత్మహత్యకు కారణమైనటువంటి వారిని రక్షించేందుకు నెల్లూరు జిల్లా ఎస్పీ ప్రయత్నం చేశారన్నారు. దళితులకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోమన్నారు. పోస్టింగ్‌ల కోసం పోలీసులు ఎంత నీచానికి దిగజారుతారో కావలి ఘటనే ఇందుకు నిదర్శనమన్నారు. తనను అర్ధరాత్రి 2 గంటలకు అరెస్ట్‌చేసి 600 కి.మీ తిప్పరని ఆరోపించారు. పోలీసులకు దమ్ముంటే తక్షణమే కావలి ఎమ్మెల్యేను జిల్లా నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు.

# పుంగనూరులో అక్రమ కేసులు, అరెస్టులు

### డీజీపీకి చంద్రబాబు నాయుడు లేఖ



పుంగనూరులో టీడీపీ వారిపై కేసుల్లో సాధారణంగా ఫిర్యాదుదారులు పోలీసులు లేదా స్థానిక రెవెన్యూ అధికారులు ఉంటున్నారు. ఫిర్యాదుదారు సిద్ధంగా ఉండి, నిందితుల జాబితాలో పాటు ఎఫ్ఐఆర్‌లో 'ఇతరులను' చేర్చుతున్నారు. ఉద్దేశ్యపూర్వకంగా సెక్షన్ 307 లేదా ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక సెక్షన్ లు పెడుతున్నారు. రాష్ట్రంలోని మాచర్ల, కుప్పం, తంబళ్లపల్లె, తదితర ప్రాంతాల్లో నమోదైన ఎఫ్ఐఆర్‌లలో కూడా ఇదే ధోరణి కనిపిస్తోంది. ఎఫ్ఐఆర్ నం. 2/2023లో పేర్కొన్న రెవెన్యూ అధికారి ఫిర్యాదులో టీడీపీ నేతలపై మాత్రమే కఠినమైన సెక్షన్‌లు పెట్టారు. వైసిపి నేతలపై సాధారణ సెక్షన్లతో నామమాత్రపు కేసు పెట్టారు. ఈ చర్యలు పోలీసుల అధికార దుర్వినియోగాన్ని ఎత్తిచూపుతున్నాయి. రాజకీయ ప్రతీకారం తీర్చుకోవడం కోసమే టీడీపీ మద్దతుదారులపై ఈ అక్రమ కేసులు అని కోర్టులో రిమాండ్‌ల తిరస్కరణ ద్వారా అర్థం అవుతోంది. ఈ కేసులు ఒక వర్గం పోలీసులు, వైఎస్సార్‌సీపీ నేతలకు మధ్య జరిగిన కుమ్మక్కుకు సాక్ష్యం. పలు సందర్భాల్లో పోలీసు యూనిఫాం ధరించకుండా, నేమ్ బ్యాడ్జ్ ధరించకుండా వచ్చి నిందితులను తీసుకు వెళ్తున్నారు. ఇది సుప్రీంకోర్టు మార్గదర్శకాలను తీవ్రంగా ఉల్లంఘించడమే. ఇంత పెద్దఎత్తున చట్టాన్ని ఉల్లంఘించిన ఆ పోలీసు అధికారులపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. పోలీసులు చట్ట ప్రకారం విధులు నిర్వర్తించకుంటే, రాబోయే కాలంలో అలాంటి పోలీసులను చట్ట ప్రకారం శిక్షిస్తారని గుర్తుంచుకోవాలి.

- చంద్రబాబునాయుడు

# అధికార పార్టీ నేతల కనుసన్నల్లో సంక్రాంతి బరులు సిద్ధం




సంక్రాంతి పండుగ ముందుగానే మొదలైంది. గడచిన మూడేళ్లు ఈ పండుగపై కరోనా తీవ్ర ప్రభావం చూపింది. ఇప్పుడు ఆంక్షలు ఉన్నప్పటికీ కరోనా ప్రభావం లేకపోవడంతో ఈసారి పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని పల్లె ప్రజలు సిద్ధమయ్యారు. సంక్రాంతి వచ్చిందంటే వివిధ రకాల క్రీడలు, ఆటల పోటీలు ఉంటాయి. వంటకాలు సిద్ధమవుతాయి. ఇది నాణేనికి ఒకవైపు. మరోవైపు ఏలూరు జిల్లాలో కోడిపందాలు విస్తృతంగా నిర్వహిస్తారు. కోడిపందేలకు యధేచ్ఛగా బరులు సిద్ధం చేస్తున్నా యంత్రాంగం చేష్టలుడికి చూస్తోంది. అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, నేతలు, వారి అనుయాయులే బరులు నిర్వహిస్తున్నారు. సాక్షాత్తు జిల్లా ప్రధాన కేంద్రం సమీపంలో బరులు సిద్ధం చేయడం విశేషం. అధికార పార్టీ నేతలు స్వయంగా బరులు, కోడిపందేల నిర్వహణ చేయడానికి సంసిద్ధులుగా ఉన్నారు. జిల్లాల సరిహద్దు ప్రాంతాలు తెలంగాణలోని ప్రజాప్రతినిధులు, నాయకులు ఇతరులకు వాట్సఅప్ ద్వారా ఇప్పటికే సమాచారం అందించారు. పశ్చిమగోదావరి జిల్లాలో జరిగే పందేలకు సినీతారల సందడి ఎక్కువగా ఉంటుంది. వీరు ప్రత్యేక ఆకర్షణగా ఉంటారు. కోట్ల రూపాయలు చేతులు మారనున్నాయి.



# యువత

చైతన్యరథం
https://www.telugudesam.org/

చదివింది సులభంగా గుర్తుకు రావాలంటే పదేపదే రాయాలి. చదివింది చేతితో రాసినపుడు త్వరగా రీకాల్ అవుతుంది. క్లాస్ అయిపోయిన తరువాత నోట్స్‌ను నీట్‌గా రాసుకోవడం వల్ల కూడా ఫలితం ఉంటుంది.



హెల్ప్ డెస్క్

## షార్ట్ హెయిర్‌తో అదిరేటి స్టైల్స్



ఆడవాళ్ళ అందాన్ని జుట్టు మరింత పెంచేస్తుంది. అయితే అందరి ఇష్టాయిష్టాలు వేర్వేరుగా ఉంటాయి. అందరికీ ఒకటే నచ్చక్కర్లేదు. స్ట్రెయిట్ హెయిర్ ఉన్నవారు అందంగా కనబడాలంటే ఓపెన్ హెయిర్ బాగుంటుంది. స్ట్రెయిట్ హెయిర్ లుక్ మిమ్మల్ని అందంగా మార్చేస్తుంది. దీని మీద మీరు కొంచెం జూలరీ పెట్టుకుంటే చాలా బాగుంటారు. కాబట్టి ఓపెన్ స్ట్రెట్ హెయిర్‌ని మీరు వేసుకోండి. ఇది మీకు బాగా సెట్ అవుతుంది. అలానే మీ హెయిర్ స్టైల్‌ని చూసి అంతా బాగుంది అని అంటారు.

## వింటర్‌లో కొత్త కొత్తగా

ఎప్పుడూ వాడే స్వెటర్లను వాడాలంటే ఎవరికైనా బోరే. అందుకే రకరకాల స్వెటర్లు మార్కెట్లోకి వస్తున్నాయి. అబ్బాయిలకైతే రాజకీయ నాయకులు వేసుకునే కోట్ మోడల్ స్వెటర్లు ఇప్పుడు ట్రెండ్. అలాగే చిన్న పిల్లలకు మిక్కీమౌస్, టామ్ అండ్ జెర్రీ లాంటి షేప్స్‌లో స్వెటర్లు వస్తున్నాయి. వాటిని వేసుకోవడానికి పిల్లలు కూడా ఉత్సాహం చూపుతారు. చలికాలంలో స్వెటర్లతో పాటే గ్లౌవ్స్ కూడా ఇంపార్టెంటే. అవీ కలర్‌ఫుల్‌గా. స్వెటర్‌తో పాటు మ్యాచ్ అయ్యేలా చూసుకోండి. వింటర్‌లో ఉలెన్ హ్యాట్స్‌కు భలే ఆదరణ ఉంటుంది. మంకీ క్యాప్స్ ఎప్పటి నుంచో ఉన్నప్పటికీ వాటిలో కొత్త ప్యాట్రన్లు వచ్చాయి తప్ప వాటి డిజైన్‌లో ఏ మార్పూ రాలేదు. చెవులను కూడా కప్పేవిధంగా ఉండే బీనీ హ్యాట్స్‌కు మంచి క్రేజ్ ఉంటుంది. ఊలుతో అల్లినవే కాకుండా ఫర్, ఫెల్ట్ ఫ్యాబ్రిక్‌తో డిజైన్ చేసిన హ్యాట్స్ దొరుకుతున్నాయి. చంకీ న్యూస్ బోయ్, ఫ్లీస్, ఊల ఫెడోరా, స్లాచీ నిట్ బెరెట్‌లు వింటర్‌లో ఆదరణ ఉన్న మరికొన్ని హ్యాట్స్.



# చదువు

గేట్ పరీక్ష అడ్మిట్ కార్డులను ఐఐటీ కాన్పూర్ అధికారిక వెబ్‌సైట్ http://gate.iitk.ac.in/ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

## ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే లక్ష్యమా

పబ్లిక్ సర్వీస్ కమిషన్లు నిర్వహించే గ్రూప్స్ ఉద్యోగాలకు భారీ సంఖ్యలో అభ్యర్థులు దరఖాస్తు చేస్తుంటారు. ఇంత పోటీని తట్టుకొని ఉద్యోగం సంపాదించాలంటే ప్రణాళికాబద్ధంగా సన్నద్ధం అవ్వాల్సిందే. ఏ పోటీ పరీక్షలోనైనా సరైన సమాధానాన్ని ఒక నిమిషంలోపే గుర్తించగలిగే సామర్థ్యం ముఖ్యం. సోషల్ మీడియాలో వ్యాపించే నెగెటివ్ ప్రచారాలకు దూరంగా ఉండండి. ప్రామాణిక పుస్తకాల నుంచి సమాచారాన్ని సేకరించి మీరే సొంతంగా నోట్స్ తయారుచేసుకోండి. మార్కెట్‌లో/ సోషల్ మీడియాలో దొరికే స్టడీ మెటీరియల్ నాణ్యతను పరిశీలించాకే, దానిపై ఆధారపడండి. ప్రశాంతమైన మనసుతో, ఎలాంటి ఆందోళనకూ గురి అవ్వకుండా పరీక్షకు సన్నద్ధమై మీ లక్ష్యాన్ని చేరుకోండి. జనరల్ నాలెడ్జ్, సెక్రటేరియల్ ఎబిలిటీస్‌ల్లో మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలుంటాయి. ప్రాంతీయ భౌగోళిక, సామాజిక, సంస్కృతి, వారసత్వం, ఆర్థికం, కళలు, సాహిత్యం, పాలన విధానాలపై అవగాహన ఏర్పర్చుకోండి. దీంతోపాటు భారత రాజ్యాంగం, భారత భౌగోళిక అంశాలు, భారత ఆర్థిక వ్యవస్థ, భారత జాతీయోద్యమం అంశాలపై కూడా పట్టు సాధించండి. దైనందిన జీవితంలో సైన్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణ సమస్యలు, విపత్తు నిర్వహణ, అంతర్జాతీయ సంబంధాలు, సమకాలీన సంఘటనలపై కూడా ప్రశ్నలుంటాయి. విజయం సాధించాలంటే రోజుకు కనీసం 8 గంటలు చదవాల్సిన అవసరం ఉంది.



హెల్ప్ డెస్క్

## బీఆర్ఓలో 567 ఉద్యోగాలకు ప్రకటన

న్యూఢిల్లీలోని బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (బీఆర్ఓ) నుంచి నియామక ప్రకటన వెలువడింది. ప్రకటించిన ఖాళీల్లో రేడియో మెకానిక్-2, ఆపరేటర్ కమ్యూనికేషన్-154, డ్రైవర్ మెకానికల్ ట్రాన్స్‌పోర్ట్ (ఓజీ)-9, వెహికల్ మెకానిక్-236, ఎంఎస్‌డబ్ల్యూ డ్రిల్లర్-11, ఎంఎస్‌డబ్ల్యూ మేసన్-149, ఎంఎస్‌డబ్ల్యూ పెయింటర్-5, మెస్ వెయిటర్-1 పోస్టులున్నాయి. మొత్తం 567 పోస్టుల్లో అన్‌రిజర్వ్‌డ్‌కు 244, ఎస్సీకి 92, ఎస్టీకి 30, ఓబీసీకి 148, ఈడబ్ల్యూఎస్‌కు 53 కేటాయించారు. పోస్టును అనుసరించి మెట్రిక్యులేషన్, ఐటీఐ పాసవ్వాలి. డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి. రేడియో మెకానిక్, ఆపరేటర్ (కమ్యూనికేషన్), డ్రైవర్ మెకానికల్ ట్రాన్స్‌పోర్ట్ (ఆర్డినరీ గ్రేడ్), వెహికల్ మెకానిక్ పోస్టులకు అభ్యర్థుల వయసు 18 నుంచి 27 సంవత్సరాల మధ్య ఉండాలి.

చైతన్యరథం
https://www.telugudesam.org/

భారత రాజ్యాంగ మౌలిక నిర్మాణాన్ని పార్లమెంట్ మార్చ జాలదు. ఈ విషయంలో సుప్రీం కోర్టుకు మాత్రమే అంతిమ అధికారం ఉందని చెప్పడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నా.
-జగదీప్ ధన్‌కర్, ఉప రాష్ట్రపతి





# నిన్న జోషిమఠ్, నేడు అలీగఢ్
# ఇళ్లు బీటలు వారడంతో జనం బెంబేలు

ఉత్తరాఖండ్‌లోని జోషిమఠ్ ప్రాంతంలో భూమి క్షీణించిన నేపథ్యంలో భయాందోళనల మధ్య జనం గడుపుతున్నారనే విషయం మరుగున పడకముందే ఉత్తర ప్రదేశ్‌లోని అలీగఢ్ కన్వారిగంజ్ ప్రాంతంలోని కొన్ని ఇళ్లలో అకస్మాత్తుగా పగుళ్లు ఏర్పడటం స్థానికులను భయాందోళనలకు గురి చేసింది. 'గత కొన్ని రోజులుగా, మా ఇళ్లలో కొన్ని పగుళ్లు పడ్డాయి. దీని కారణంగా మేము భయాందోళనలతో జీవిస్తున్నాం. దీనిపై ఫిర్యాదు చేశాం. కానీ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఎటువంటి ఖచ్చితమైన చర్యలు తీసుకోలేదు. ఇళ్లు కూలిపోతాయేమోనని భయపడుతున్నామని' స్థానికులు చెబుతున్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. స్మార్ట్ సిటీ పథకం కింద ప్రభుత్వం ఏర్పాటు చేసిన పైప్‌లైన్ ప్రస్తుతం లీకేజీ అవుతుండడంతో పగుళ్లు ఏర్పడ్డాయి. "మూడు నాలుగు రోజుల నుంచి ఈ పగుళ్లు ఏర్పడుతున్నాయని. ఒక్కొక్క ఇంటి నుంచి ఈ పగుళ్లు వీధివీధికీ పాకుతున్నాయని, ఇందుకు కారణం తెలియక పిల్లలతో ఇంట్లో గడపాలంటేనే భయమేర్పడుతోందని స్థానికులు వాపోతున్నారు. అధికారుల నుంచి ఎటువంటి చర్యలు లేకపోగా కేవలం హామీలు, వాగ్దానాలతో కాలం వెళ్లబుచ్చుతున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. ఇదిలావుండగా, మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ రాకేష్ కుమార్ యాదవ్ సమస్యను గ్రహించి, శాఖ ద్వారా అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. 'కన్వారిగంజ్ ప్రాంతంలో కొన్ని ఇళ్లకు పగుళ్లు వచ్చినట్టు ఇప్పుడే సమాచారం అందిందన్నారు.

అప్రమత్తం

## జోషిమఠ్‌లో మైక్రో సీస్మిక్ అబ్జర్వేషన్ సిస్టమ్ ఏర్పాటు

చమోలి జిల్లాలోని జోషిమఠ్ ప్రాంతాన్ని విపత్తు పీడితప్రాంతంగా ప్రకటించారు. ఈ ప్రాంతంలో ఇళ్లలోను, వెలుపల రోడ్లపైన పెద్దపెద్ద పగుళ్లు ఏర్పడుతున్నాయి. ఉత్తరాఖండ్‌లోని హిమాలయ పట్టణం క్రమంగా మునిగిపోతున్న జోషిమఠ్‌లో మైక్రో సీస్మిక్ అబ్జర్వేషన్ సిస్టమ్‌లను ఏర్పాటు చేయనున్నట్లు కేంద్రం మంగళవారం ప్రకటించింది.



ఆందోళన

## అంబానీ స్కూల్‌కు బాంబు బెదిరింపు: కేసు నమోదు

ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోని ధీరూభాయ్ అంబానీ స్కూల్‌కు బాంబు బెదిరింపు కాల్ వచ్చింది. స్కూల్‌లో టైం బాంబ్ పెట్టినట్లు కాల్ చేసిన వ్యక్తి పేర్కొన్నాడు. వెంటనే పాఠశాల ఉపాధ్యాయులు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ముంబై పోలీసులు గుర్తు తెలియని వ్యక్తిపై కేసు నమోదు చేశారు.



విచారకరం

## లోయలో పడిన ఆర్మీ వాహనం

జమ్మూ కశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలో నియంత్రణ రేఖ వెంబడి పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో లోతైనలోయలో వాహనం జారిపడి ముగ్గురు సైనికులు. జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్ మరణించారని ఆర్మీ బుధవారం తెలిపింది. జేసీఓ, మరో ఇద్దరు ర్యాంక్ సైనికులు మచ్చిల్ సెక్టార్‌లో పెట్రోలింగ్‌లో ఉండగా మంగళవారం ముగ్గురూ లోయలోకి జారిపోయారని తెలిపింది.

టెక్నాలజీ

## అతిపెద్ద రివర్ క్రూయిజ్ 'గంగా విలాస్' 13న ప్రారంభం



51 రోజుల రివర్ క్రూయిజ్‌ను దేశ సాంస్కృతిక మూలాలతో అనుసంధానించడానికి, దాని వైవిధ్యంలోని అందమైన అంశాలను కనుగొనడానికి ప్రత్యేక అవకాశం అని ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం అన్నారు. జనవరి 13న తాను ప్రారంభించనున్న పపంచంలోనే అతిపెద్ద రివర్ క్రూయిజ్‌గా అభివర్ణించిన ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రి సర్బానంద సోనోవాల్ ట్వీట్‌పై ఆయన స్పందించారు. ప్రపంచంలోని కొన్ని శక్తిమంతమైన నదులపై భారతదేశపు పురాతన వారసత్వం ద్వారా ఒక కాలిబాట. ప్రపంచంలోనే అతి పొడవైన నది క్రూయిజ్ గంగా విలాస్‌ను ప్రధాని నరేంద్ర మోదీ వచ్చే 13న ఫ్లాగ్-ఆఫ్ చేస్తారని మంత్రి ట్వీట్ చేశారు.

వెనుకబాటు

## జాన్సన్ అండ్ జాన్సన్ బేబీ పౌడర్‌కు ఊరట

బేబీ పౌడర్ ఉత్పత్తులను తయారు చేయడానికి, విక్రయించడానికి, పంపిణీ చేయడానికి జాన్సన్ అండ్ జాన్సన్ కంపెనీ లైసెన్స్‌ను రద్దు చేస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన రెండు ఉత్తర్వులను బాంబే హైకోర్టు బుధవారం రద్దు చేసింది. న్యాయమూర్తులు గౌతమ్ పటేల్, ఎస్‌జి డిగేలతో కూడిన డివిజన్ బెంచ్ కంపెనీ ఉత్పత్తులను తయారు చేయడానికి, విక్రయించడం, పంపిణీ చేయడానికి అనుమతించింది. 2022 సెప్టెంబరు 15న లైసెన్సును రద్దు చేస్తూ, విక్రయాలను నిలిపి వేయాలని ఆదేశించింది.


చైతన్యరథం

https://www.telugudesam.org/

సైన్యంలో ఉన్నప్పుడు అఫ్ఘానిస్థాన్‌లో తాలిబన్లపై పోరాడాను. ఆ సమయంలో 25 మంది చంపాను. తాలిబన్లను మనుషులుగా చూడొద్దని ఆర్మీ అధికారులు నాకు చెప్పారు.

– ప్రిన్స్ హ్యారీ.






LISTEN

బైడెన్ ప్రత్యేక న్యాయవాది రిచర్డ్ సాబెర్ మాట్లాడుతూ, అధ్యక్షుడి లాయర్లు కార్యాలయ స్థలాన్ని క్లియర్ చేస్తున్నప్పుడు గత నవంబర్‌లో డాక్యుమెంట్‌లను కనుగొన్నారని, అటువంటి వస్తువులన్నింటినీ నిర్వహించే నేషనల్ ఆర్కైవ్స్‌కు అప్పగించారని చెప్పారు.

# రహస్య పత్రాల రట్టు

## బైడెన్‌కు బిగుసుకుంటున్న ఉచ్చు

అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మాజీ కార్యాలయంలో దొరికిన రహస్య పత్రాల సంఘటన అమెరికన్ రాజకీయాల్లో పెను సంచలనంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. కొంత మంది నాయకుల రాజకీయ జీవితంలో పెనుమార్పులకు కాగలదని భావిస్తున్నారు. బైడెన్ పాత కార్యాలయంలో లభించిన రహస్యపత్రాల్లో ఉక్రెయిన్, ఇరాన్‌లకు సంబంధించిన ముఖ్యమైన పత్రాలున్నాయని, ఎన్నికల్లో లబ్ధికోసం వీటిని తొక్కిపట్టినట్లుగా భావిస్తున్నారు. ఈ పత్రాలు దేశంలోని కీలకవ్యక్తులకు ఇంటెలిజెన్స్ వర్గాలు సమర్పించే పత్రాలుగా తెలుస్తోంది. 2013-16 సేకరించిన పత్రాలివి. ఆ కార్యాలయంలో మరో మూడు పెట్టెల్లో మరిన్ని పత్రాలున్నాయని సీఎన్ఎన్ తెలియజేసింది. బైడెన్‌ను ప్రస్తావిస్తూ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియాలో పోస్టులు కుమ్మరిస్తున్నారు. బైడెన్ కార్యాలయంలో లభించిన పత్రాల నిగ్గుతేల్చేందుకు ఎఫ్‌బీఐ దర్యాప్తును ఆయన సమర్థించారు. ఈ రహస్య పత్రాలు లభించకూడని చోట లభించడమే ప్రస్తుతం ఆలోచించాల్సిన విషయంగా రాజకీయ పండితులు ఆశ్చర్యం ప్రకటిస్తున్నారు. దీంతో బైడెన్‌చుట్టూ ఉచ్చు బిగుస్తోందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సహజంగా రిపబ్లికన్లు బైడెన్‌కు వ్యతిరేకంగా వాదిస్తుండగా కీలక డెమొక్రాట్లు బైడెన్‌కు అండగా నిలుస్తున్నారు. వాషింగ్టన్ థింక్ ట్యాంక్‌లో తాను ఉపయోగించిన కార్యాలయంలో వైస్ ప్రెసిడెంట్‌గా ఉన్నప్పటి నుంచి రహస్య పత్రాల విషయాల గురించి తనకు తెలియదని, అక్కడ అవి లభించడం ఆశ్చర్యం కలిగిస్తోందని బైడెన్ అంటున్నారు. అక్కడ లభించిన పత్రాల్లో ఏమున్నదో కూడా తనకు తెలియదని ఆయన ప్రకటించారు. దర్యాప్తు విషయంలో తాను పూర్తిగా సహకరిస్తానని, త్వరలోనే వాస్తవాలు వెల్లడవుతాయని ఆయన అన్నారు.

### పన్ను ఎగవేత కేసులో ట్రంప్ ఎగ్జిక్యూటివ్‌కు జైలు

పన్ను ఎగవేత కేసులో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ అలెన్ వీసెల్‌బర్గ్‌కు ఐదు నెలల జైలు శిక్ష పడింది. పన్ను ఎగవేసినందుకు ట్రంప్ హయాంలో మాజీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ అలెన్ వీసెల్‌బర్గ్‌కు న్యూయార్క్ స్టేట్ సుప్రీం కోర్టు జైలుశిక్ష విధించింది. ట్రంప్ వ్యాపార సామ్రాజ్యంలో దీర్ఘకాలం ఎగ్జిక్యూటివ్‌గా ఉన్న అలెన్ వీసెల్‌బర్గ్‌ను మంగళవారం కస్టడీలోకి తీసుకున్నారు.

### అమెరికాకు భారత్‌తో మేలైన రక్షణ సంబంధాలు

భారత్‌తో అమెరికాకు చాలా ముఖ్యమైన రక్షణ సంబంధాలున్నాయని పెంటగాన్ మంగళవారం తెలిపింది. భద్రతా సహకారం, రక్షణ సహకారం విషయానికి వస్తే అమెరికా, భారత్ మధ్య చాలా ముఖ్యమైన సంబంధం ఉందని, తాము భారత నాయకత్వంతో నిమగ్నమై ఉండటానికి ఎదురుచూస్తున్నామని పెంటగాన్ ప్రెస్ సెక్రటరీ జనరల్ పాట్ రైడర్ విలేకరులతో అన్నారు.



ధిక్కార కేసులో మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌తో పాటు ఆయన పార్టీకి చెందిన ఇతర అగ్రనేతలకు పాకిస్థాన్ ఎన్నికల సంఘం మంగళవారం బెయిలబుల్ అరెస్ట్ వారెంట్లు జారీ చేసింది. పాకిస్థాన్ ఎన్నికల సంఘం (ఈసీపీ) చీఫ్ ఎలక్షన్ కమిషనర్ సికిందర్ సుల్తాన్ రాజాపై పాకిస్థాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పీటీఐ) అగ్రనేతల ఆరోపణలతో ఈ వారెంట్లు జారీ అయ్యాయి.

విచారం

### గ్రీస్ చివరి రాజు కన్‌స్టాంటైన్ మృతి

గ్రీస్ మాజీ చివరి రాజు కన్‌స్టాంటైన్ మరణించారు. 82 ఏళ్ల మాజీ రాజు ఎథెన్స్‌లోని ఆసుపత్రిలో మృతిచెందారు. ఆయన మరణాన్ని మంగళవారం ఆసుపత్రి వైద్యులు ధ్రువీకరించారు. అయితే అధికారిక ప్రకటన పెండింగ్‌లో ఉన్న తదుపరి వివరాలు లేవు.



దాడి కేసు

### మూడో ప్రపంచ యుద్ధం ఒట్టిదే: జెలెన్స్కీ

రష్యాతో కొనసాగుతున్న వివాదంలో పరస్పరం కొన్ని ఎదురుదెబ్బలు తగులుతున్న నేపథ్యంలో మూడో ప్రపంచ యుద్ధం ఉండదని ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ చెప్పారు. మంగళవారం వార్షిక గోల్డెన్ గ్లోబ్ అవార్డుల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మొదటి ప్రపంచ యుద్ధం మిలియన్ల మంది ప్రాణాలను బలిగొందని, రెండో ప్రపంచ యుద్ధం పది లక్షల మందిని బలిగొందని తెలిపారు. మూడో ప్రపంచయుద్ధం ఉండదని అభిప్రాయపడ్డారు.

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/



'ఆర్ఆర్ఆర్‌కు వస్తున్న ఆదరణ చూసి మా నాన్నతో సీక్వెల్‌పై చర్చించా. అప్పుడే ఓ అద్భుతమైన ఆలోచన తట్టింది. ఆ ఆలోచన ఆధారంగా వెంటనే కథ రాయడం ప్రారంభించాం.'

– రాజమౌళి, డైరెక్టర్



3

కేజీఎఫ్ చాప్టర్ 3 సినిమా 2025లో ప్రారంభమై 2026 తర్వాతే విడుదలవుతుందని నిర్మాత విజయ్ కిరగందూర్ తెలిపారు.



## నా రెండు సినిమాలూ ఒకేసారి రావడం నా అదృష్టం

ప్రస్తుతం అగ్ర హీరోలతో వరుస సినిమాలు చేస్తూ జోరు చూపిస్తుంది శృతిహాసన్ 'వాల్తేరు వీరయ్య', 'వీరసింహారెడ్డి' చిత్రాల గురించి విలేకరులతో మాట్లాడుతూ పలు విషయాలను పంచుకుంది ఆమె. "నా రెండూ ఒకేసారి రిలీజ్ కావడం నా అదృష్టంగా భావిస్తున్నా. రెండూ ఒకేసారి వస్తాయని ఊహించలేదు. నా కెరీర్‌లో ఇలా జరగడం ఇది రెండో సారి. అయితే ఈ సంక్రాంతి మాత్రం చాలా ప్రత్యేకం. చిరంజీవి, బాలకృష్ణ లాంటి ఇద్దరు లెజెండ్ హీరోలతో కలిసి ఒకేసారి రావడం అదృష్టంగా భావిస్తున్నా. ఇప్పుడు ఒత్తిడి ఏం లేదు. కాకపోతే రెండు చిత్రాలు సెట్స్‌పై ఉన్నప్పుడు ఒత్తిడిగానే అనిపించేది. నా ఎక్స్‌ప్రెషన్స్ ఎలా వచ్చాయి? సంభాషణలు సరిగ్గా చెప్పానా? హావభావాలు సరిగ్గా పలికాయా లేదా? అని ఆలోచిస్తుండేదాన్ని. నా పని పూర్తయ్యాక మాత్రం ఎలాంటి ఒత్తిడీ లేదు. ఎందుకంటే ఇప్పుడు ఫలితం ప్రేక్షకుల చేతుల్లో ఉంది". అని అంది.



## నాటు నాటు సాంగ్‌కు గోల్డెన్ గ్లోబ్ అవార్డు ప్రధాని మోదీ ప్రశంసలు

గోల్డెన్ గ్లోబ్ అవార్డుల్లో ఆర్ఆర్ఆర్‌లోని నాటు నాటు సాంగ్‌కు .. బెస్ట్ ఒరిజినల్ సాంగ్ అవార్డు దక్కింది. రాజమౌళి డైరెక్షన్‌లో వచ్చిన ఆ ఫిల్మ్.. అంతర్జాతీయంగా ఎన్నో సంచలనాలు క్రియేట్ చేసింది. ఆ భారీ బడ్జెట్ ఫిల్మ్‌లో జూనియర్ ఎన్టీఆర్, రామ్‌చరణ్ నటించారు. అయితే ఎంఎం కీరవాణి తన మ్యూజిక్‌తో మ్యాజిక్ చేశాడు. నాటు నాటు బీట్‌తో అమెరికా థ్రిల్ అయ్యేలా చేశాడు. కీరవాణి బృందానికి ప్రధాని మోదీ కంగ్రాట్స్ తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డు ప్రతి దేశ పౌరుడు గర్వపడేలా చేసిందన్నారు. కీరవాణి, ప్రేమ్ రక్షిత్, కాల భైరవ్, చంద్రబోస్, రాహుల్ సిప్లిగంజ్‌లకు విషెస్ చెబుతున్నానన్నారు. రాజమౌళి, ఎన్టీఆర్, చరణ్‌కు కంగ్రాట్స్ చెప్పారు.

# క్రీడలు

భారత్, శ్రీలంక మధ్య 2వ వన్డే మ్యాచ్ జనవరి 12న జరగనుంది.



## ఇదే చివరిగేమ్ అన్నట్లు ఆడాలి: సెంచరీపై కోహ్లీ స్పందన

శ్రీలంకతో జరిగిన తొలి వన్డేలో అద్భుత ప్రదర్శనతో శతకాన్ని నమోదు చేశాడు కింగ్ కోహ్లీ. అంతర్జాతీయ క్రికెట్‌లో 73వ సెంచరీ బాదిన కోహ్లీ పలు రికార్డులనూ అధిగమించాడు. మ్యాచ్ అనంతరం తన సెంచరీపై కోహ్లీ మాట్లాడాడు. 'ఇదే మీ చివరి గేమ్ అన్నట్లు ఆడాలి. సంతోషంగా ఉండాలి. ఆట ముందుకు సాగుతూనే ఉంటుంది. నేను ఆనందంగా ఉంటూ ఆటను ఆస్వాదించా. మంచి మొత్తాన్ని స్కోరు బోర్డుపై ఉంచేందుకు ప్రయత్నించాను.' అంటూ కోహ్లీ వివరించాడు.

### నేటి మ్యాచ్‌లు

ఇండియా x శ్రీలంక
(మ.1.30 నుంచి)

# పృథ్వీషా తొలి ట్రిపుల్ సెంచరీ రంజీల్లో రెండు రికార్డులు బద్దలు

ముంబై ఆటగాడు పృథ్వీ షా రంజీ ట్రోఫీ కెరీర్‌లో తొలి ట్రిపుల్ సెంచరీ సాధించాడు. 383 బంతుల్లో 379 పరుగులు చేసి.. తృటిలో నాలుగో సెంచరీని వదులుకున్నాడు. రంజీ ట్రోఫీలో ముంబై ఆటగాడు చేసిన అత్యధిక స్కోరును కూడా పృథ్వీషాదే. రంజీ ట్రోఫీ చరిత్రలో ఇది రెండో అత్యధిక ఇన్నింగ్. అంతకుముందు బీబీ నింబాల్కర్ 1948-49 సీజన్‌లో మహారాష్ట్ర తరఫున 443 పరుగులతో రికార్డు నెలకొల్పాడు. రంజీ ట్రోఫీలో ఓపెనర్ చేసిన అత్యధిక స్కోరు కూడా పృథ్వీదే. 379 పరుగులు చేసిన త్రిపుర ఆటగాడు సమిత్ గోహెల్ నెలకొల్పిన రికార్డును బద్దలు కొట్టాడు. రంజీ ట్రోఫీ రౌండ్-5 మ్యాచ్ ముంబై-అసోం మధ్య గౌహతిలో జరుగుతుంది. తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై జట్టు మంగళవారం 2 వికెట్లకు 397 పరుగులు చేసింది. పృథ్వీ 240 పరుగులతో క్రీజులో ఉన్నాడు. బుధవారం తొలి సెషన్‌లో 326 బంతుల్లో ట్రిపుల్ సెంచరీని పూర్తి చేసిన పృథ్వీషా 379 పరుగులు చేసి ఔటయ్యాడు. ఈ ఇన్నింగ్స్‌లో అతడు 49 ఫోర్లు, 4 సిక్సర్లు బాదాడు. రంజీ ట్రోఫీలో అతడి అత్యుత్తమ స్కోరు కూడా ఇదే. 2019-20 రంజీ సీజన్‌లో బరోడాపై 202 పరుగులు చేశాడు. రెండో సెషన్‌లో ముంబై 3 వికెట్లకు 608 పరుగులు చేసింది. కెప్టెన్ అజింక్యా రహానే సెంచరీ చేసి సర్ఫరాజ్ ఖాన్‌తో కలిసి ఆడుతున్నాడు.



చైతన్యరథం

పేదవారికి సంక్రాంతి పండుగ చేసుకునే పరిస్థితి లేదు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు కుటుంబంతో కలిసి ఆనందంగా పండుగ చేసుకోవాలని ఉద్దేశ్యంతో చంద్రన్న కానుక ఇచ్చేవారు. - సుగుణమ్మ, మాజీ ఎమ్మెల్యే






# సైకో పోవాలి, సైకిల్ పాలన రావాలి: దేవినేని ఉమా

ఎన్టీఆర్ జిల్లా, మైలవరం నియోజకవర్గం రెడ్డిగూడెం మండలం, పాత నాగులూరు గ్రామంలో బుధవారం మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం జరిగింది. టీడిపి పార్టీ శ్రేణులతో కలసి వైసీపీ పాలనలో నిరంకుశ విధానాలతో 15 అంశాలను ప్రాతిపదికగా తీసుకుని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల తరుపున టీడీపీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా 92612 92612 నంబరుకు మిస్డ్ కాల్ ఇవ్వాలని కోరారు. మన పార్టీలోనే ఉండి అన్ని తెలుసుకొని చివరి ఆరు నెలలు ముందు పార్టీ మారి దొంగ దెబ్బ వేశారు. నేడు సంవత్సరం ఉండగానే జెండాపై కపిరాజు అన్నారు. ఎన్ని మోసాలు, ఎన్ని అబద్ధాలు, ఎన్ని విషప్రచారాలు చేశారు. ఎన్నిసార్లు ఊరి తీస్తానని అన్నారని వివరించారు.






## వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపుతాం: రమేష్‌కుమార్‌రెడ్డి

రాష్టంలో అవినీతి, అరాచక, నియంతృత్వ, అక్రమ పాలనను సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని త్వరలోనే గద్దె దింపుదాం అని రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం నీలకంఠరావు పేటలో ముస్లిం మైనార్టీ సోదరుల ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, వైసిపి ప్రభుత్వం కొనసాగిస్తున్న అరాచకాల గురించి ప్రజలకు వివరించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి గత టిడిపి హయాంలో ముస్లిం మైనార్టీలకు అందేటటువంటి దుల్హాన్ పథకం, రంజాన్ తోఫా,మసీదుల్లో పనిచేస్తే మౌజమ్ లకు జీతాలు ఇవ్వడం తదితర పథకాలను లేకుండా చేశారని ఆరోపించారు.ఈ ప్రభుత్వంలో రాష్టంలోని ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలకు రక్షణ లేకుండా పోయిందన్నారు.మహిళల పరిస్థితి అయితే మరింత దారుణంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతినిత్యం సామాన్యుల జీవింతాలతో చెలగాట మాడుతున్న వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలంటే ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచేందుకు ప్రజలంతా సైనికుల్లా ముందుకు కదలాలని ఆయన పిలుపునిచ్చారు.

## సంక్షిప్తం

### అంతరాయం

సాఫ్ట్‌వేర్ లోపాల కారణంగా అమెరికాలో విమాన సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. నాలుగువందలకుపైగా విమానాలు నిలిచినట్లు అధికారులు ప్రకటించారు.

### సంబరాలు

గుడివాడలో సంక్రాంతి సంబరాలను టిడిపి నేత వెనిగండ్ల రాము ప్రారంభించారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా సంబరాలు జరుపుతున్నట్లు చెప్పారు.

### అడ్డగింత

వెంకటాచలంలో టిడిపిలో చేరేందుకు వెళ్తున్న యువకులను పోలీసులు అడ్డగించారు. దీనిపై మాజీ మంత్రి సోమిరెడ్డి పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. యువకులు నినాదాలు చేశారు.

### సిబిఐ

నెల్లూరు కోర్టులో ఫైల్స్ చోరీ కేసుకు సంబంధించి మాజీ మంత్రి సోమిరెడ్డిచంద్రమోహన్‌రెడ్డి మరోసారి సిబిఐ ఎదుట హాజరయ్యారు. సిబిఐ కోరిన విధంగా డాక్యుమెంట్‌లు, పెన్‌డ్రైవ్ అందజేశారు. మంత్రి కాకాణిపై తాను త్వరలోనే క్రిమినల్ వేయనున్నట్లు చెప్పారు. అబద్ధాలు, అక్రమాలతో కాకాణి పెరుగుతున్నాడని ఆరోపించారు.



LISTEN

ఎన్‌ఆర్‌ఐ టిడిపి ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ పూర్తిచేసుకున్న యువకులకు విదేశాలల్లో ఉద్యోగ నియమక పత్రాలు అందజేసిన టిడిపి నాయకులు

వేధింపులు

## ప్రజాస్వామ్యం అపహాస్యం: ఎమ్మెల్యే గోరంట్ల



బ్రిటిష్ కాలం నాటి జీవోలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆరోపించారు. రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిపక్షాలను అణిచివేయాలని చూస్తుందన్నారు. అన్ని పార్టీలు ఏకమై జీవో 1 రద్దు కోసం ప్రభుత్వంపై పోరాడాలని పిలుపునిచ్చారు. జగన్ పాలనను తరిమికొట్టేందుకు అందరూ ఏకం కావాలన్నారు.

విచారం

## పెన్షన్ అడిగితే కారం కొట్టారు: రజీమా

పెన్షన్ రాలేదని అడిగితే కళ్లలో కారం కొట్టారు. వైసీపీ నాయకులే నిన్న నా ఇల్లు ధ్వంసం చేశారు. కారం కొట్టిన వాళ్లపై కేసు పెడదామని పీఎస్‌కు వెళ్తే రాత్రి వరకు ఉంచారు. నేను వైసీపీ గెలుపుకోసం పనిచేశాను. న్యాయం అడిగితే కొట్టాలని జగన్ చెప్పారా? అని కృష్ణలంక బాధితురాలు రజిమా వాపోయారు.తమను వైసిపి నాయకులు తీవ్రంగా వేధించారని ఫాతిమా, శైలులు ఆరోపించారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/





# శ్రీరాముడు రావణుని కన్నా బలహీనుడా?... ఇతరుల సాయం ఎందుకు తీసుకున్నాడు?

గత ఆదివారం తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కలిసి చీకటి జీవో నెం.1 గురించి చర్చించి ఓ కప్పు కాఫీ తాగితే... జగన్ రెడ్డి, ఆయన భజనగణం మూడు చెరువుల నీరు తాగారన్న తెలుగుదేశం వ్యాఖ్య ప్రజల్లో బాగా పేలింది. ఈ రెండు పార్టీలు వచ్చే ఎన్నికల్లో బహుశా కలిసి పోటీ చేయవచ్చు, ఆ విధంగా చేస్తే తమ పవర్ కట్ అవుతుందని జగన్ బృందం వణికిపోతోంది. అందుకనే అసంబద్ధ వ్యాఖ్యలతో అట్టి పొత్తు కుదరకుండా చేయాలని నానా తంటాలు పడుతున్నారు అధికారపార్టీ గణం. దమ్ముంటే సింగిల్ గా తెలుగుదేశం పోటీ చేయాలని... జనసేనకు 175 సీట్లల్లో పోటీ చేసే సత్తా ఉందా అని సవాళ్లు చేస్తూ ఈ రెండు పార్టీలు కలిసి పోటీ చేస్తే తప్పని, అనైతికమని కూడా దిగజారి మాట్లాడుతున్నారు జగన్ బృందం.

ఈ నేపధ్యంలో ప్రతిపక్ష పార్టీల కూటములు తత్సంబంధిత విషయాల గురించి క్లుప్తంగా చర్చించుకోవడం ఉచితం. ప్రధాన ప్రశ్న ఏమంటే అధికారపార్టీని ఓడించడానికి ప్రతిపక్షాలు కలిస్తే అది తప్పా?

గత డిసెంబర్ 27న విజయవాడలో తెదేపా ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో ప్రముఖ దళిత నాయకుడు పోతుల బాలకోటయ్య ఈ ప్రశ్నకు చక్కటి సమాధానం చెప్పారు. ఆయనేమన్నారంటే... భగవత్ స్వరూపుడు, సర్వశక్తిమంతుడయిన శ్రీరామ చంద్రుడు ఒంటరిగా రావణాసురుడిని ఓడించలేక వాలి, సుగ్రీవుడు, విభీషణుడు, హనుమంతుడు, వానరసైన్యాల మద్ధతు తీసుకున్నాడా? కానేకాదు... ఒక దుర్మార్గుడిని ఓడించడానికి ప్రజలందరిని సమాయత్తం చేసి అది ప్రజా విజయంగా నిరూపించవల్సిన అవసరం ఉన్నందున శ్రీరాముడు ఇతరుల సహాయం తీసుకున్నారని... జగన్ రెడ్డికి ఈ అవగాహన లేక మాట్లాడుతున్నాడని బాల కోటయ్య గారు వివరించారు.

ఇప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ గారి పయనాన్ని పరిశీలిద్దాం. 2014 లోక్ సభ ఎన్నికల్లో పొత్తులు పెట్టుకొని కేంద్రంలో 30 ఏళ్ల సంకీర్ణ ప్రభుత్వాల పాలన అనంతరం బీజేపీ నాయకత్వంలో సింగిల్ పార్టీ మెజారిటీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. బీజేపీకి సింగిల్ గా మెజారిటీ వచ్చినా 2019 ఎన్నికల్లో తిరిగి ఎన్డీఏ అలయెన్స్ గా పోటీ చేసి గెలిచారు. మోదీ గారు భయపడి ఈ విధంగా చేశారా? విశాల భారతదేశంలో అన్ని వర్గాల ప్రజల ప్రాతినిధ్యాన్ని ప్రతిబంభింపజేయడానికే ఆయన వివిధ పార్టీల సంకీర్ణంగా పోటీ చేసి ప్రభుత్వాన్ని తిరిగి ఏర్పాటు చేశారు. జగన్ బృందం ఆలోచన మేరకు మోదీ గారి ఈ విధంగా చేయడం తప్పు కాదా? తెదేపా, జనసేనల ఊహాత్మక పొత్తు గురించి బెంబేలెత్తి ఏదేదో మాట్లాడుతున్న జగన్ బృందం అదే ప్రశ్నలను బీజేపీకి ఎందుకు సంధించటం లేదు? వారిదగ్గర జవాబు ఉండదు.

దేశ స్వాతంత్ర్యానంతరం దాదాపు 20 ఏళ్లు కేంద్రంలోను, రాష్ట్రాల్లోను కాంగ్రెస్ పాలించిన తరువాత 1967లోనే పొత్తులు, సంకీర్ణ ప్రభుత్వాల అధ్యాయం మొదలయ్యింది. దీంతో ప్రాంతీయ పార్టీల ఏర్పాటు, వాటి విస్తరణలతో ఫెడరల్ వ్యవస్థ దేశంలో మరింత బలిష్టమైంది. శతాబ్దాలుగా వంచనకు గురైన జాతులకు, కులాలకు రాజకీయ సాధికారిత ఏర్పడి వారి గళం రాజకీయ ఎవనికపై గర్జించడం మొదలయ్యింది. కరుడుగట్టిన పెత్తందారి అయిన జగన్ రెడ్డికి ఈ పరిణామం రుచించదు. వంచనకు గురవుతున్న అట్టి వర్గాలను ఇంకా అణగదొక్కాలని ఆయన లక్ష్యం. ఒక ఛాన్స్ అంటూ ప్రాదేయపడి 151 సీట్లతో అధికారం చేపట్టినప్పటి నుండి తనకు మద్ధతునిచ్చిన ప్రజలను నిలువునా నీట ముంచి వారి ఉజ్వల భవితను సమాధి చేయడమే లక్ష్యంగా పెట్టుకొని విధ్వంస పాలన సాగిస్తున్న సైకో రెడ్డికి ప్రజా కూటమి గిట్టదు. ఈ మనసికత జగన్ రెడ్డి ఆయన భజన గణంలో స్పష్టంగా వెల్లడౌతుంది.

2004లో కాంగ్రెస్, తెలంగాణ రాష్ట్ర సమితి కలిసి పోటీ చేసి గెలిస్తేనే కదా జగన్ రెడ్డి తండ్రి అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి అయింది. అది అనైతికమా? తనకు, తన తండ్రికి ఒకనీతి ఇతరులకు వేరొకటా? తాను, తన కులానికి చెందిన మరో నలుగురు పెత్తనం చేస్తుంటేనే కదా జగన్ ప్రభుత్వం ఒక కుల ప్రభుత్వమని ముద్ర వేసుకుంది. ఏక కుల ప్రభుత్వమే సాగాలని జగన్ కాంక్ష కాబోలు. అందుకే తనను ఓడించటానికి ఎవరూ కలవకూడదని ఆరాటపడుతున్నారు.

ఉప్పొంతున్న ప్రజా వ్యతిరేకత స్పష్టంగా వెల్లడి అవుతున్నప్పటికి 175 సీట్లు తామే గెలుస్తామని డంబాలు పలుకున్న జగన్ రెడ్డి వెన్నులో ఒణుకు మొదలయ్యింది. నిజంగా ప్రజలు తమ వెంటే ఉన్నారనే నమ్మకం ఉంటే చంద్రబాబు సభలను నిషేదిస్తూ చీకటి జీవో నెం.1 జారీ చేయవల్సిన అవసరం ఏముంది? ప్రశ్నించిన ప్రతి సామాన్యుడి గొంతు నొక్కుతూ చిల్లర కేసులు పెట్టవల్సిన ఆగత్యమేముంది.? వేలాది పోలీసుల బందోబస్తు, బారికేడ్లు, పరదాల మాటున తిరగవల్సిన అవసరం జగన్ కు ఎందుకు దాపురించింది? తన పార్టీ ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడవల్సిన పరిస్థితి ఎందుకొచ్చింది? సమాధానం స్పష్టం... జగన్ పీఠాలు కదలిపోయాయి... ఓటమి తధ్యమని నిర్ధారణ అయ్యింది.

ప్రజా మద్ధతుతో 151 సీట్లతో అధికారం చేపట్టి హుందాగా వ్యవహరిస్తూ ప్రజానుకూల పాలన చేయవల్సిన జగన్ రెడ్డి సైకోగా వ్యవహరిస్తూ అబద్దాలు, అకృత్యాలు, అరాచకాలు, అప్పుల కుప్పలతో సామాన్యడి నడ్డి విరిచారు. నిజంగా నేడు ప్రజలు తన వెంటే ఉన్నారన్న నమ్మకం, ఆత్మస్థైర్యం ఉంటే ప్రతిపక్షాల కూటమిని ఊహించుకొని బెంబేలు పడవల్సిన అవసరం ఏమాత్రం లేదు. దీనికి విరుద్ధంగా నడుస్తున్న జగన్ ప్రవర్తన ఆయనలో గూడుకట్టుకున్న తీవ్రమైన అబధ్రతా భావానికి స్పష్టమైన సంకేతం.

ఈ ఒక్కసారి ఎట్టైన గెలవాలి... లేకపోతే సమాధి అవుతామంటున్న జగన్ వ్యాఖ్యలు. ఓడిపోతే అవమానకరమన్న బొత్స మాటలు. గెలిచే సీను లేదంటున్న ఆనం మాటలు. ప్రజల్లో సైకిల్ గాలే తోలుతుందన్న ధర్మాన నిజాయితీ వచ్చే ఎన్నికల అనంతరం రానున్న మార్పుకు స్పష్టమైన సంకేతాలు.

ఫించన్ కావాలని దీనంగా అడిగే మహిళల కళ్లల్లో కారం చల్లుతున్న వైసీపీ నేతలు. ఫ్రీగా మాంసం ఇవ్వలేదని ఫించన్లు కట్ చేస్తామన్న వాలెంటీర్లు. అప్పులు పుట్టడం లేదని ఫించన్ దారులకు దొంగ నోట్లు ఇస్తున్న ప్రభుత్వం... ఇట్టి పలు నిర్వాకాలతో ప్రజలు తమకు చరమగీతం పాడతారని జగన్ భజనగణం డిసైడైపోయారు. అందుకే చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అంటే భయం. ఏ విధంగానైన వాళ్లిద్దరిని కలవకుండా చేయాలని కుట్రలు.

చల్లని వెన్నెలతో చంద్రుడు మనోల్లాసం కలిగిస్తాడు... అలసిన జనానికి పవనుడు సేదతీరుస్తాడు... పొత్తుల సంగతి ఎట్లున్నా చంద్రపవనమంటే జగన్ రెడ్డికి ఇప్పటి నుంచే చెమటలు పడుతున్నాయి.

కనుక... రాబోయే మరో చీకటి జీవో బహుశా ఏమంటే... రాష్ట్రంలో ప్రతిపక్షాలు ఎన్నికల పొత్తులు పెట్టుకోకూడదు... ముఖ్యంగా తెలుగుదేశం, జనసేనలు కలవకూడదు.

అంచా అయ్యేశ్వరరావు